ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 643

ఉదయం 122413

File Copy
Dept. of Info & Public Relations
Telephone : 4343

చందా రేట్లు

	పోస్టుద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

నున్నటి క్షౌరము కోసం రెండుసార్లు పదును పెట్టిన
ZENITH SPECIAL BLADES
జెనిత్ బ్లేడ్లు వాడండి.
LPE Alvin. R. 25 TL

సంపుటి 8 :: సంచిక 66 | విజయవాడ, సెప్టెంబర్ 5, 1967 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

భారీవర్షాలవల్ల ఆగ్నేయ రైల్వేలో రాకపోకలకు అంతరాయం

ఖరగ్‌పూర్, చక్రధర్‌పూర్‌లలో మద్రాసు, బొంబాయి ఎక్స్‌ప్రెస్‌ల నిలిపివేత

ఒరిస్సాలోని బాలాసోర్, మయూర్‌భంజ్ జిల్లాలకు వరదలవల్ల పంటలకు తీవ్ర నష్టం:

సహాయ కార్యక్రమం కొనసాగుతున్నట్టు ముఖ్యమంత్రి సింగ్‌దేవ్ వెల్లడి

కలకత్తా సెప్టెంబరు 4—

హౌర్డిపాడా - బాలాసోర్ స్టేషన్ల మధ్య వరద నీటిలో రైలుమార్గం మునిగిపోయినందున హౌరా నుంచి మద్రాసు పురీ వెళ్ళనున్న రైళ్ళనన్నిటిని ఆగ్నేయ రైల్వే అధికారులు రద్దుచేసినట్లు తెలుస్తున్నది.

ఒరిస్సాలో వల్లభిపూర్ వద్ద వైతరణీనది పది అడుగుల ప్రమాద సాయిని దాటినట్టు తెలుస్తున్నది. నేటి ఉదయం జట్‌పూర్ వద్ద ప్రమాదసాయికి పైగా మూడు అడుగులు ప్రవహించుతున్నందున పట్టణానికి ప్రమాదం ఏర్పడినట్టు తెలుస్తున్నది

నేటి ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరిన హౌరా-మద్రాసు డీలక్స్ ఎక్స్‌ప్రెస్‌ను ఖరగ్‌పూర్‌లో ఆపివేసినట్టు ఆగ్నేయ రైల్వే ప్రకటనలో తెలియజేయబడింది.

హౌరా - నాగపూర్ మెయిన్ లైనులో రూర్కెలా - మనోహర్‌పూర్ మధ్య వరదలవల్ల రైలుమార్గం జలమయం అయినందువల్ల రైళ్ళరాకపోకలకు అంతరాయం కలిగిందని తెలుస్తున్నది.

నేటి సాయంత్రానికి హౌరా చేరవలసిన కొందాయి - హౌరా ఎక్స్‌ప్రెస్‌ను రూర్కెలాలో నిలిపివేశారు. హౌరా నుంచి బయలుదేరిన కొందాయి ఎక్స్‌ప్రెస్‌ను చక్రధర్‌పూర్‌లో నిలిపివేసినట్టు తెలియజేయబడింది

అల్మోరా నుంచి బస్సుల రాకపోకలు నిలుపుదల

అల్మోరా సెప్టెంబరు 4 — అల్మోరా, రాణీఖేత్, నైనీతాల్ జిల్లాలకు మిగతా దేశంతో సంబంధం తెగిపోయినట్టు తెలుస్తున్నది. కత్‌గోదామ్‌కు ఆరుమైళ్ళ దూరంలో దోగాంవ్‌వద్ద కొండ చరియలు జారిపోయిన పరిణామం కలిగినట్టు వివాణా పౌరకార్యాలకు ఆటంకం కలిగినట్టు తెలుస్తున్నది.

ఢిల్లీ, హరియానా ప్రాంతాలలో వరదలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 —

ఢిల్లీ హరియానాలకు చెందిన వరద బాధిత ప్రాంతాలను సందర్శించిన అనంతరం గండివడిన బవానా కరకట్ట ప్రాంతాన్ని జాగ్రత్తగా కాపాడాలాయాలని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు సూచించారు.

ఈ కరకట్టకు వెంటనే మరమ్మతులు చేయడానికి వీలుగా హరియానా ప్రభుత్వం దానిని ఢిల్లీ పరిపాలనకు అప్పగించాలని కూడా డాక్టర్ రావు సూచించారు

ఎడమవైపు కరకట్టలో నీరు ఉరకడానికి ఎలుక కన్నాలే కారణమని, దీనివల్ల ఇది కట్టకు గండిపడడానికి దోహదంచేసే పరిణామం అమితనష్టాన్ని కలిగించాయని ఆయన అన్నారు.

డాక్టర్ రావు వెంట ఢిల్లీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ ఎస్. ఎల్. నైనుసింగ్. ఇరిగేషన్ శాఖకు చెందిన తదితర సీనియర్ ఉద్యోగులు ఉన్నారు. వీరు అలిపూర్, కంజేవాలా బ్లాకులను కూడా సందర్శించారు.

ఉత్తరప్రదేశ్‌లో వరదలు

లక్నో, సెప్టెంబరు 4 — బారాబంకీ జిల్లాలో ఘర్ఘరానది పొంగువల్ల ఈశాన్య రైల్వేకు ప్రమాదం సంభవించినట్టు తెలుస్తున్నది. బిషామ్‌పుర్ స్టేషన్‌కు కూడా ఈ వరద ప్రమాదం ఏర్పడినట్టు తెలుస్తున్నది.

ఈ లోపునా ఎలిస్ బ్రిడ్జికి మధ్యగా ఆనకట్ట గోడలు విరిగిపోవడంవల్ల సెంట్రల్ రైల్వే లైను, బ్రిడ్జి భద్రత పరిశీలించబడినట్టు తెలుస్తున్నది.

వరదమరి దిశగా ప్రవహించే ఘర్ఘరా నది ఫతేపూర్ తహసీలీలో గజేపూర్ సమీపంలో ఉన్నపార్శ్వ గ్రామాన్ని కోస్తున్నట్టు తెలుస్తున్నది.

కారదా గ్రామాన్ని ఇదివరకే ఈ నది తన తడిపిని పెట్టుకుంది.

బుందేల్ ఖండ్ నుంచి అందుతున్న వార్తలనుబట్టి యమునానది వరదలవల్ల సికందరా, బర్రీ తహసీల్స్‌కు చెందిన సుమారు నూరు గ్రామాలకు సత్వరం బాటిల్లినట్టు తెలుస్తున్నది.

ఒరిస్సాలో వరదలు

కటక్, సెప్టెంబరు 4 — గత 24 గంటలలో కురిసిన భారీ వర్షాలవల్ల బాలాసోర్ జిల్లాలోని బల్లాబాలంగ్, సువర్ణరేఖ నదులు పొంగి ప్రమాదస్థాయిని దాటినట్టు తెలుస్తున్నది.

బాలాసోర్ వద్ద వరదలు జాతీయ రహదారికి గండికొట్టి కలిగించిన నష్టంగా రద్దు మరి రాకపోకలకు పెద్ద కమ్యూనికేషన్స్‌కు అంతరాయం కలిగింది.

బాలాసోర్‌నుంచి ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి బాలాసోర్, భద్రాయి జిల్లాలను స్టేషన్ ప్రాంతాలలో అనేక మాలు వరదలో చిక్కుకున్నట్టు తెలుస్తున్నది.

ఆనంగాని, ఎఖుపుర్‌లు వరదలోయిన వార్తలు ఇంతవరకు అందలేదని తెలుస్తున్నది.

వరద ప్రాంతాలలోని పరిస్థితి మునకకు గురిఅయినట్టు తెలుస్తున్నది. అయితే నష్టం జరిగినట్టు వార్తలు రాలేదు.

అధికార వార్తలనుబట్టి బల్లాబాలంగ్‌నది 5 అడుగుల ప్రమాదస్థాయిని దాటి పరొక అడుగు పెరిగినట్టు తెలుస్తున్నది. నది ఇంకా పొంగుతునే ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. సువర్ణరేఖ ప్రమాదస్థాయికిపైన 17 అడుగుల ఎత్తున ప్రవహిస్తున్నట్టు తెలుస్తున్నది. గత 24 గంటలలో 18 అంగుళాల

(మిగతా 4 వ పేజీలో)

ఢిల్లీలో న్యాయశాఖ మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ఆయనకు కుడిప్రక్క కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్‌ను కూడా చూడవచ్చు.

లోకంతీరు

మద్య నిషేధం దేశమంతా ప్రవేశపెడితారన్ని దుర్వార వినీ దుఃఖాన్ని పోగొట్టుకోడానికి పాపం రెండు గ్లాసులు ఎక్కువ పుచ్చుకున్నట్టన్నాడు

మహారాష్ట్రలో రెండు కొత్త ప్రభుత్వ శాఖల ఏర్పాటు

పూనా, సెప్టెంబరు 4 — మహారాష్ట్రలో సంస్కృతి వికాసానికి, క్రీడల అభివృద్ధికి కృషి చేయడానికి సాంస్కృతిక వ్యవహారాలు క్రీడల పేరిట రెండు కొత్త ప్రభుత్వ శాఖలను స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ రెండు కొత్త శాఖలు త్వరలోనే అవతరించనున్నాయి

ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నేడు మంత్రివర్గం రెండవ రోజు కార్యక్రమంలో ఉదయం సమావేశం పూర్తయినాక ఈ సమయాన్ని వలేకరులకు తెలియజేశారు.

రెట్టింపుకు పైగా రాజస్థాన్ మంత్రివర్గం విస్తరణ

19 మంది కొత్తవారిని నియమిస్తూ ముఖ్యమంత్రి సుఖాడియా ప్రకటన

జైపూర్, సెప్టెంబరు —4

రాజస్థాన్ మంత్రివర్గాన్ని ఇప్పటి సంఖ్యకంటె రెట్టింపుకు పైగా పెంచారు. ఇప్పుడు 12 మంది సభ్యులుగల మంత్రి వర్గాన్ని ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియాతో సహా 30కి పెంచారు.

మంత్రివర్గంలో కొత్తగా చేర్చుకొనబడ్డ 19 మంది పేర్లనూ సుఖాడియా ప్రకటించారు.

అయిదుగురు క్యాబినెట్ మంత్రులను, అయిదుగురు స్టేట్ మంత్రులను, తొమ్మిది మంది డిప్యూటీ మంత్రులను శ్రీ సుఖాడియా నియమించారు.

అయిదుగురు పార్లమెంటరీ కార్యదర్శులను కూడా ఆయన నియమిస్తారు. ఈ పదవుల కోసం ఎంచుకొన్న వ్యక్తులనుంచి ఇంతవరకు తనకుసమతి లభించలేదని శ్రీ సుఖాడియా చెప్పారు.

కొత్త మంత్రులు రేపు ప్రమాణస్వీకారం చేస్తారు.

మంత్రి వర్గాన్ని ఇంకా విస్తరించవలసే అవకాశం వున్నదా అని ప్రశ్నించగా, శ్రీ సుఖాడియా లేదని సమాధానం చెప్పారు.

అసెంబ్లీ సమావేశం కార్యక్రమం

సోమవారంనాడు భూమిశిస్తు హెచ్చింపు బిల్లుపై నివేదిక సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4 — వచ్చే సోమవారం ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశం మొదటిరోజున రెవిన్యూ మంత్రి వి. వి. రాజు భూమిశిస్తు హెచ్చింపు బిల్లుపై సెలక్టు కమిటీ నివేదికను సమర్పిస్తారు.

శ్రీ జి. వి. చౌదరి పబ్లిక్ అకౌంట్స్ చేసిన అభ్యర్థనా ప్రకారం మద్యపాన నిషేధబిల్లుపై సెలక్టు కమిటీ నివేదికను ఎక్సయిజ్ మంత్రి శ్రీ వి. సత్యనారాయణరావు సమర్పిస్తారు.

ఆ తరువాత పే కమిషన్ నివేదికపై సభ రెండు రోజులు చర్చిస్తుంది.

ప్రశ్నోత్తరాల తర్వాత శ్రీ ఆర్. రామగోపాలరెడ్డి నోటీసు ఇచ్చిన వరహాకుల తీర్మానంపై చర్చ జరుగుతుంది.

టిబెట్‌లోని భారతీయుల ఆస్తులు

చైనా ప్రభుత్వం స్వాధీనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 — టిబెట్‌లోని లాసా, గార్టన్, యాటుంగ్ ఎత్తుపాలలోని భారతీయ ఆస్తులను చైనా ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది.

పీకింగ్‌లోని భారత దౌత్యకార్యాలయానికి చైనా విదేశాంగశాఖ అందచేసిన లేఖలో ఈ మూడు ఎత్తుపాలలోను భారతీయ ఆస్తులను స్థానికాధికారులు స్వాధీనం చేసుకొన్నట్టు తెలియజేశారు.

ఈ లేఖ నేడు భారత ప్రభుత్వానికి అందినది.

ఈ తరహాల విలువ విషయమై సంప్రతింపులు జరపడానికి ఒక దౌత్య ప్రతినిధిని నియమించ వలసిందిగా చైనా ప్రభుత్వం భారతదేశాన్ని కోరింది.

లాసాలోని భారత దౌత్య కార్యాలయాన్ని 1962 డిసెంబరులో ఇండియా మూసివేసింది మిగతా రెండు ఎత్తుపాలలోని భారత దౌత్య కార్యాలయాలను 1962కు ముందుగా మూసివేశారు.

శ్రీ కామరాజ్

మద్రాసు సెప్టెంబరు 4 — కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ ఢిల్లీ నుంచి నేటి మధ్యాహ్నం విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆయనకు విమానాశ్రయంలో తమిళనాడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణస్వామి నాయుడు స్వాగతం చెప్పారు.

ఏడుగురు సభ్యుల కుటుంబం ఆత్మహత్య

మదురై, సెప్టెంబరు 4 — వళనిలోని ప్రభుత్వ యూనియన్‌లోగల ప్రైవేటు పెట్రోల్ ఫ్యాక్టరీలో చౌకీదారుగా ఉన్న అయ్యాశేవర్ అనే వ్యక్తి తన భార్య, అయిదుగురు పిల్లలతో సహా ఆగస్టు 30వ తేదీన వళనికి దగ్గరలోగల ఇన్నత కొండ శిఖరంమీదినుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తున్నది.

పిల్లల వయస్సు 18 సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాల వరకు వున్నట్టు తెలుస్తున్నది వారి మృత దేహాలను విన్న ఇదుంబన్ మలై కొండ చరియలో కనుగొనడం జరిగింది.

ఇక్కడకు అందిన సమాచారాన్ని బట్టి ప్యాక్టరీలో 300 మెటల్ పీపులు దొంగిలింపబడిన సంఘటనను పురస్కరించుకొని మరి కొందరు చౌకీదార్లతోసహా అయ్యాశేవరను కూడా కార్మికులు ఉద్యోగం నుంచి తొలగించారని తెలుస్తున్నది.

ఆగస్టు 30 వ తేదీన శేవరి వళని వదలివెళ్ళినట్టు తెలుస్తున్నది. అప్పటి నుంచి వారి మృతకాయాలు కనిపించే వరకు వారి జాడ తెలియలేదని తెలుస్తున్నది. వళని పోలీసులు కేసునమోదు చేసి దీనిని ఆత్మహత్యగా పరిగణించారు.

ఇజ్రాయెల్ నౌకలపై ఈజిప్టు సేనల కాల్పులు

టెల్‌అవీవ్ ప్రకటన

టెల్‌అవీవ్ సెప్టెంబరు 4 — సూయజ్ కాల్వలో క్వైవిల్ రేవునుదక్షిణంగా గస్తీతిరుగుతున్న రెండు ఇజ్రాయెల్ నౌకలపై ఈజిప్టు సేనలు నేటి ఉదయం కాల్పులు జరిపినట్టు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి నేడు ప్రకటించారు

ఇబ్రహీం రేవు సమీపం నుంచి ఈజిప్టు నౌకలు తేలికపాటి ఆయుధాలతో కాల్పులు జరిపినవి.

ఇజ్రాయెల్ సేనలు ఎదురు కాల్పులు జరిపినవని. ఇరువైపుల మధ్య గంటకు పైగా కాల్పులు జరిగినవి. ఈ కాల్పుల ఉపయోగం పది గంటలకు ప్రారంభమైనవి

గత అరు వారాలలోను ఈ ప్రాంతంలో సంఘర్షణలు జరగడం ఇదే ప్రథమం.

ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఆహార ధాన్యాల రవాణా

డిటెన్షన్ చట్టంక్రింద మొదటిసారిగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఒకరి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 4 —

ఆహార ధాన్యాలను అక్రమంగా రవాణాచేసేవారిని అరెస్టు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు మొదటిసారిగా డిటెన్షన్ చట్టాన్ని అమలు జరిపింది.

ఇతర రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను అక్రమంగా రవాణా చేస్తున్నట్టు చెప్పబడుతున్న మదెలబండి నివాసి ఎమ్. సత్య నారాయణను నేడు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు అరెస్టుచేయడం జరిగింది.

ఆహార ధాన్యాల అక్రమ రవాణా చేసే ముఠా నెలకొన్న ప్రముఖ వ్యక్తులను అరెస్టుచేయడానికి రాష్ట్ర పోలీసు శాఖకు చెందిన ప్రత్యేక నేరపరిశోధక విభాగం సంసిద్ధంగా వున్నట్టు తెలుస్తున్నది.

జిల్లాల మధ్య ఆహారధాన్యాల రవాణాపై విధింపబడిన ఆంక్షలను ఇటీవల రద్దు చేయడం ఆహారధాన్యాల అక్రమ రవాణాకు పెద్దఎత్తున సహాయకారిగా వున్నట్టు తెలుస్తున్నది.

శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం నుంచి ఒరిస్సా సరిహద్దు ప్రాంతానికు తొన్నలు సజరను అక్రమంగా రవాణాచేస్తున్న లారీ మొన్న శనివారంనాడు ప్రత్యేకనేరపరిశోధక విభాగం పోలీసులు పట్టుకొన్నారు ఇచ్ఛాపురంలోని గిరిజన ప్రాంతాల ద్వారా గంజాం జిల్లాలో సుమారు 8500 బస్తాల తొన్నలు ఒరిస్సా, ఎస్సీ, బెంగాల్‌లకు అక్రమంగా రవాణా చేయబడినట్టు ప్రత్యేక నేర పరిశోధన విభాగం పోలీసులు తెలియజేశారు.

మన సరిహద్దు ప్రాంతం వేయి మైళ్ళకు పైగా వున్నందున, ఆహార ధాన్యాల అక్రమ రవాణాను మాకు అరికట్టలేకపోతున్నట్టు పోలీసు అధికారి ఒకరు తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేకనేర పరిశోధన విభాగం పోలీసు దళంలో తగినంతగా సిబ్బందిగానీ, పరికరాలుగానీ లేవని అయన చెప్పారు.

ఇటీవల కొద్ది వారాలుగా అనంతపురం, నిజామాబాద్ జిల్లాల నుంచి బియ్యం పెద్ద ఎత్తున దొంగరవాణా అవుతున్నట్టు తెలుస్తున్నది.

కేంద్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రావు ఆరవ తేదీన మద్రాసు నుంచి విమానంలో ఇక్కడకు వస్తారు. ఎనిమిదవ తేదీన ఢిల్లీ వెడతారు.

నేడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా యావద్భారత దేశం పరిగణిస్తున్నది

మద్రాసు - హౌరా మెయిల్ రద్దు

మద్రాసు, సెప్టెంబరు 4 — ఆగ్నేయ రైల్వేకు చెందిన కొన్ని పెద్దస్టేషన్లలో రైలు మార్గాలకు గండు పడిన పరిణామం మద్రాసు నుంచి హౌరా వెళ్ళే రైళ్ళు బాలేశ్వరు మార్గంమీద వెళ్ళనున్నట్టు నేడు విడుదలచేసిన రైల్వే ప్రకటనలో తెలియజేయబడింది

నేటి మద్రాసు-హౌరా మెయిల్, రేపటి మద్రాస్-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేసినట్టు ఆ ప్రకటనలో తెలియజేయబడింది.

ఎన్నడూ చూడని తరహా కథ — తిప్పక వినోదపరచే చిత్రం
సెప్టెంబరు 7 వినాయకచవితి విడుదల



1967 సెప్టెంబర్ 5 మంగళవారం
శ్రీ నవంగనామ సంవత్సర
భాద్రపద శుద్ధ పాడ్యమి
పాడ్యమి: సా॥ 3.08 పుబ్బ: సా॥ 9.08
వర్జ్యం: సా॥ 3.54 నుంచి 5.24 వరకు

1967 సెప్టెంబర్ 6 బుధవారం
శ్రీ నవంగనామ సంవత్సర
భాద్రపద శుద్ధ విదియ
విదియ సా॥ 12.33 ఉత్తర: సా॥ 7.42
వర్జ్యం: సా॥ 0.38 నుంచి 2.02 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

కాశ్మీర్ పరిస్థితి

కాశ్మీర్‌లో పండితవర్గం ఆందోళన చినికి చినికి గాలివానగా పరిణమించనున్నదని ఆదుర్దాపడుతున్న సమయంలో హోంమంత్రి శ్రీ చావన్ కృషి ఫలితంగా అది ప్రస్తుతానికి వాయిదా పడ్డం ముదావహం.

కల్లోలాలకు ఆలవాలం కాశ్మీర్. ఒక ప్రక్క చైనా, మరొక ప్రక్క పాకిస్తాన్ దానిపై కన్ను వేశాయి. అక్కడ ఏ పాటి అశాంతి రేగినా, దాన్ని తమ స్వార్థానికి వుపయోగించుకోవాలని అవి రెండు పొంచి వున్నాయి. లోగడ హజ్రత్‌బల్‌లో మహమ్మద్ ప్రవక్త పవిత్రకేశం అదృశ్యమైనప్పుడేమి, అక్కడ మతతత్వాలు చెలరేగిన ఇతర సందర్భాలలోనేమి ఆ పరిస్థితిని తన స్వప్రయోజనానికి వినియోగించుకోవాలని పాకిస్తాన్ ప్రయత్నించింది. "హిందూ" దేశంలో "ముస్లిం" కాశ్మీర్ ప్రజలు దురవస్థలు పడుతున్నారని రేడియో పాకిస్తాన్ దుష్ప్రచారం చేసింది.

ఒక హిందూ యువతిని ఒక ముస్లిం యువకుడు నిర్బంధంగా వివాహం చేసుకున్నాడన్న ఆరోపణపై మొన్న కాశ్మీర్ పండితులు ప్రారంభించిన ఆందోళన తీవ్ర రూపం ధరించి చివరికి మత సమస్యగా పరిణమించింది. ఈ సందర్భంలో జరిగిన ఆందోళనలో సైన్యం కూడా జోక్యం చేసుకొనవలసి వచ్చడం, తుపాకి కాల్పులలో ముగ్గురు మరణించడం, అనేక మంది గాయపడ్డం, పెక్కు మంది కాశ్మీర్ పండితులు జైళ్లకు వెళ్లడం జరిగింది హిందూ కార్యాదరణ సమితి అని ఒక సంఘం ఏర్పడగా, దానికి ప్రతిగా ముస్లిం కార్యాదరణ సంఘం బయలుదేరింది. గృహదహనాలు, రాళ్లు విసురుకోవడంవంటి దౌర్జన్య చర్యలు కూడా జరిగాయి. పెద్ద పెట్టున మత కలహాలు జరిగడానికి కావలసిన పూర్వరంగం సిద్ధమైంది.

ఇట్టి విషమ పరిస్థితిలో హోంమంత్రి శ్రీ చావన్ శ్రీనగర్ వచ్చి, ఉభయవర్గాలతో సంప్రతింపులు జరిపి మొత్తంమీద ఈ ఆందోళనను విరమింపజేశారు ఈ సందర్భంలో కుదిరిన ఒప్పందం ప్రకారం కాశ్మీర్‌లోని పండితవర్గం ఫిర్యాదులు, కష్టనిష్ఠురాల పరిశీలనకు ఒక కమిటీని నియమించవలసి వుంటుంది. నిర్బంధంగా మతాంతరీకరణ చేయబడిందని ఆరోపిస్తున్న బాలిక ఎవరి అధీనంలో వుండాలనే విషయాన్ని కోర్టు నిర్ణయించడానికి ఉభయవర్గాలవారు అంగీకరించారు. పోతే, ఆందోళనకారులపై పోలీసులు అత్యాచారాలు జరిపారన్న ఆరోపణకు సంబంధించి ఏమిచేయాలనే విషయాన్ని హోమ్‌మంత్రి నిర్ణయానికి విడిచిపుచ్చడానికి సమ్మతించడం పండితవర్గం సామరస్య ధోరణికి నిదర్శనంకాగా, ఆందోళన సందర్భంలో తెయిలుకు వెళ్ళినవారి నందరిని బేషరతుగా విడుదల చేయడానికి అంగీకరించడం కాశ్మీర్ ప్రభుత్వం ఉదారత్వానికి తార్కాణం.

అటు కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్, ఇటు ఆందోళనకారులను సమర్థించిన జనసంఘం నాయకుడు శ్రీ వాజ్‌పాయి ఈ ఒప్పందంపట్ల హర్షం ప్రకటించినందువల్ల, అది సత్రమంగా అమలు జరుగుతుందనే ఆశించవచ్చు. మొత్తం మీద మహమ్మద్ ప్రవక్త పవిత్రకేశం అపహరణ సందర్భంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి అప్పటి హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ వాక్చతుర్యంవల్ల సమసిపోగా, ఇప్పటి పండితవరం ఆందోళనను ప్రస్తుతానికైనా వాయిదా వేయించిన ఘనత ఇప్పటి హోమ్ మంత్రి శ్రీ చావన్‌కు దక్కింది.

ఏమైనా, ఈ ఆందోళన సందర్భంగా కాశ్మీర్‌లోని ఉభయవర్గాలలోను ఒక విధమైన అనుమానాలు, విద్వేషాలు పొడమరించాయి. వాటిని పూర్తిగా తొలగించడానికి సమర్థమైన చర్యలు తీసుకోనంతవరకు మొన్నటి పరిస్థితి తిరిగి ఎప్పుడైనా ఏర్పడవచ్చు. అందువల్లనే, ఒప్పందం అమలుకు తగినచర్యలను వెంటనే గైకొనాలని శ్రీనగర్‌నుంచి ఢిల్లీ చేరినవెంటనే శ్రీ చావన్ పకటించారు దీన్ని కార్యరూపంలో పెట్టడానికి త్వరగా చర్యలు తీసుకున్నప్పుడే కాశ్మీర్‌లో తాత్కాలికంగా ఏర్పడిన ప్రశాంతి సుస్థిరపడగలదు.

లేనిపోని బింకం

ఖార్టూంలో జరిగిన అరబ్ రాజ్యాధినేతల శిఖరాగ్ర సభలో విజయంపొందింది దూరదృష్టి కాదు, క్షణికోద్వేగం; రాజకీయదక్షత కాదు, యూదీయ విద్వేషం. ఇది అరబ్ రాజ్యాల యోగక్షేమాల దృష్టి నుంచి మాత్రమే కాక, మధ్యప్రాచ్యం పురోభివృద్ధి దృష్టినుంచి, ప్రపంచ శాంతి దృష్టినుంచి కూడా ఎంతైనా శోచనీయం.

ఇజ్రాయెల్ అస్తిత్వాన్ని గుర్తించరాదని, దానితో రాజీ ప్రసక్తిలేదని, దానితో ముఖాముఖి సంభాషణలను తలపెట్టడానికైనా వీలు లేదని ఖర్తూం సభలో నిర్ణయించారు నాసర్ మాట చెల్లితే ఈ నిర్ణయం జరిగివుండేది కాదేమో!

ఇజ్రాయెల్‌పై తిరిగి యుద్ధానికి దిగగల స్థితిలో ఈనాడు అరబ్ రాజ్యాలు లేవని నాసర్ చెప్పిన మాటను ఇతర అరబ్ నాయకులు కాదనలేకపోయినారట. రాజకీయంగా ఒత్తిడిపెట్టడం ద్వారానే అరబ్ రాజ్యాలు గత యుద్ధంలో తాము కోల్పోయిన ప్రాంతాలను తిరిగి సంపాదించుకొనవలెనన్న విషయాన్ని కూడా వారు అంగీకరించినారట. అయినప్పుడు ఇజ్రాయెల్ అస్తిత్వాన్ని గుర్తించక పోవడం ద్వారా, దానితో సంభాషణలకు సయితం విముఖత్వాన్ని ప్రదర్శించడం ద్వారా తాము ఏమి సాధించనున్నారో వారికే తెలియాలి!

పాశ్చాత్య రాజ్యాలకు పెట్రోల్ ఎగుమతులకు సంబంధించినంతవరకు ఖర్తూం సమావేశం వాస్తవిక దృష్టినే ప్రదర్శించింది. బ్రిటన్, అమెరికాలపై కన్నెర్రతో వాటికి పెట్రోల్ సరఫరాను నిలిపివేయడం వల్ల అరబ్ రాజ్యాలే విశేషంగా నష్టపడుతున్నాయి. ఇప్పటి ఆంక్షలను మరి కొంతకాలం కొనసాగిస్తే, వాటి ఆర్థిక వ్యవస్థ మరింత శిథిలావస్థలో పడిపోతుంది అందువల్ల ఈ విషయంలో అవి తమ బింకాన్ని సడలించుకొనక తప్పలేదు. అయినప్పుడు ఇజ్రాయెల్‌తో రాజీ విషయంలోనే లేనిపోని బింకం దేనికో!

ఇజ్రాయెల్ పట్ల సమానంగా విద్వేషభావం వున్నా, అరబ్ రాజ్యాల మధ్య లోలోన అసూయా విద్వేషాలు హెచ్చుగా వున్నాయి. వాటిని చంపుకో గలిగినా, అవి ఇజ్రాయెల్‌ను జయించడం కల్ల. రెండు దశాబ్దాలలో మూడు సార్లు ఇజ్రాయెల్‌పై కాలుదువ్వి, మూడుసార్లు మట్టి కరచిన అరబ్ రాజ్యాలు మరొక సారి దుందుడుకుగా వ్యవహరిస్తే, మరొక దెబ్బ తినక తప్పదు. ఈ విషయాన్ని గుర్తించడం బాధాకరమైనా గత్యంతరం లేదుకాబట్టి, ఇప్పటికైనా అరబ్ రాజ్యాలు "చెట్టుదిగడం" మంచిది.

బొద్దింకలు

కాశీవెళ్ళినా ఈగల మోత తప్పదని సామెత, రామేశ్వరం వెళ్ళినా శనేశ్వరం తప్పలేదని మరొక సామెత.

మరి కొంతకాలం తర్వాత, చంద్రమండలానికి రాకపోకలు సులభమైపోయిన తర్వాత, ఎవరైనా చంద్రలోకాన్ని చూచి రాబోతే, అక్కడవారికి బొద్దింకలు స్వాగతమివ్వవచ్చు.

బొద్దింకలను రోదసీ పరిశోధనల నిమిత్తం శాస్త్రవేత్తలు రాకెట్లతో ప్రయోగించబోతున్నారట.

బొద్దింకలు ఎటువంటి వాతావరణానికైనా తట్టుకుని బ్రతకగలవట. అందువల్లనే భూమిమీద ఎన్ని రకాల జంతుకోటి నామరూపాలు లేకుండా నశించిపోయినా, బొద్దింకలు మాత్రం కొన్నికోట్ల సంవత్సరాలుగా వర్ధిల్లుతూ వస్తున్నవని శాస్త్రజ్ఞులు చెబుతారు.

కనుకనే వాటిని చంద్రలోకానికి పంపిస్తే అక్కడ కూడా అవి బ్రతకవచ్చు. పంపించినవి కొద్ది బొద్దింకలేకదా అని నిశ్చింతగా వుండడానికి కూడా వీలులేదు. రెండు బొద్దింకలు చేరితే ఏడాదిలో ఇరవై లక్షల పిల్లలను పెట్టగలవట. ఇరవై అయిదు రోజులపాటు తిండి, నీరు లేకుండా బ్రతకగలవట. వాటిని చంద్రలోకానికి ప్రయోగించడమే జరిగితే, అక్కడికి తాను చేరుకునేసమయానికి మానవునికి పాదం మోపడానికైనా యెడం లేకపోవచ్చు.

కాశ్మీర్ కల్లోలానికి కారణమైన "వివాహ" గాథ

కాశ్మీర్‌లో పండితవర్గం తాము ప్రారంభించిన ఆందోళనను హోంమంత్రి శ్రీ చావన్ అభ్యర్థనపై వాయిదావేయడానికి అంగీకరించింది వాయిదా అంటే ఆందోళనను తిరిగి ఎప్పుడైనా ప్రారంభించడానికి అది సిద్ధమన్నమాట

అంటే ఈ రకమైన కల్లోలాలు కాశ్మీర్‌కు కొత్త కాదు. మొదటి నుంచి అది కల్లోల ప్రాంతంగానే వుండిపోయింది. అల్లుల్లా మీర్జా అఫ్జల్‌బేగ్‌ల, ఆందోళనకారులు వారిని జులుకు ఎంపిస్తే, ఆ తరువాత మహమ్మద్ ప్రవక్త పవిత్రకేశం అపహరణ సమస్య సద్దిగిందరగోళం లేగింది. ఆ తరువాత బక్షీలు, మహమ్మద్ డిటెన్షన్ మరొకసారి తీవ్రాందోళనకు కారణమైనది ఆ తరువాత 1965 లో కాశ్మీర్‌పై పాకిస్తాన్ దాడిజరిగింది. ఆ నిష్ఠంనుంచి కాశ్మీరెకాక మొత్తం దేశమే ఇంకా కోలుకోలేదు

ఇప్పుడు కాశ్మీరకు విపరీతంగా యాత్రికులు వచ్చేసమయం. ఇలాంటి సమయంలో కాశ్మీరీ పండిత వర్గం ఆందోళన చ్రారంభించడవలసి రావడం దురదృష్టకరం. ఈ ఆందోళన మరొక రూపం ధరించడం, చివరికి శాంతి భద్రతల పరిరక్షణకు సైనికులను రప్పించడం జరిగింది.

అసలు ఈ కథా ప్రారంభం చాలా ఆశ్చర్యకరమైనదేది. కథాహాలంరిచ్చినటిది. పండిత శ్రీ కాశ్మీరీ హిందూ అనే కాశ్మీరీ పండిత వంశానికి చెందిన యువతి అమెరికదేశంలోని కొలరేటివ్ సూపర్ బజారులో పనిచేస్తున్నది అమె అక్కడికి నాలుగైదు మైళ్ళదూరంలో గల రైన్వార్ అనే చోట తన నివాసం ఉన్నది. తుందానికి అమెయే జీవనాధారం. పేర్ల గర్ల్ అయిమాసాల క్రిందటనే అమె ఈ సూపర్ బజారులో చేరింది.

అదే స్టోర్స్‌లో శ్రీ ఘులాం రసూల్ కాంత్ అనే అతడు కాషియర్‌గా పనిచేస్తున్నాడు. వారమేశ్వరి నయన్ను ఎద్దేమిని సంతోషపరాడు, అమె చిన్నది. ఆకుతరం లేనిది కావడంవల్ల లెక్కలు దొక్కడం సరిగా తెలిసేది కాదని అమె తరచువారు అంటారు. అందువల్ల, కూడికలు సరిగా కూడకపోవడంవల్ల అమె తప్పకుండా లెక్కలు విమర్శిస్తూ పాధారణంగా చిక్కులలో పడకుండేదని చారిత్రకం దాని కాషియర్ అయిన ఘులాం రసూల్ కాంత్ అనకాశంగా తీసుకుని అమె లెక్కలు సరిగా తేలే వరకు ప్రతిరోజూ రాత్రి ప్రొద్దుపోయేవరకు అమెను ఆఫీసులో ఆపేపెట్టేవాడట. ఇందు నాలుగైదు మైళ్ళ దూరంలో వున్న అమెను ఇంటికి అతడు సహాయంగా తీసుకువెళ్ళేవాడట అతడుఅమెతో అర్థరాత్రంగ్రవ రించాలని యత్నించినా అమె అందుకు అవకాశ మివ్వలేదని అమె తల్లి అంటుంది. అందువల్ల, అందు అమెపై కనికో ఒకరోజున అమె మూడువేలకు లెక్క చేసలేదని తేల్చి అమె జీతం యివ్వకుండా తిరస్కరించడ ఇది జరిగి రెండు మాసాలైనది. ఇందువల్ల అమె తియుడి అతనికి లొంగిపోయింది తరువాత అమె ఇస్లాం మతం తీసుకొంది. తాను బహిరంగానే దాన్ని స్వీకరించింది మైళ్ళ దూరంలో వున్న అమెను ఇంటికి అతడు సహాయంగా తీసుకువెళ్ళేవాడట అతడుఅమెతో అర్థరాత్రంగ్రవ రించాలని యత్నించినా అమె అందుకు అవకాశ మివ్వలేదని అమె తల్లి అంటుంది. అందువల్ల, అందు అమెపై కనికో ఒకరోజున అమె మూడువేలకు లెక్క చేసలేదని తేల్చి అమె జీతం యివ్వకుండా తిరస్కరించడ ఇది జరిగి రెండు మాసాలైనది. ఇందువల్ల అమె తియుడి అతనికి లొంగిపోయింది తరువాత అమె ఇస్లాం మతం తీసుకొంది. తాను బహిరంగానే దాన్ని స్వీకరించింది

శ్రీ కాత్యాయన్

ఈ తరువాత ఎంత వ్యాయబద్ధమైనదైనా ఒక వ్యక్తిగత విషయాన్ని ఇలా ప్రక్షాందోళనగా మార్చడం ఎవరికైనా ఆశ్చర్యకరమైన విషయమే. పోలీసులు పక్షపాతంతో, మతతత్వంతో అసమర్థంగా వ్యవహరించారని వారిపై ప్రభుత్వంకూడ ఎలాంటి తర్జన తీసుకోలేదని కాశ్మీర్ పండితుల ఆరోపణ

పరమేశ్వరి ఇంకా మెట్రిక్ కాలేదనడానికి అమె స్కూలు రికార్డు సాక్షిమని, అయినప్పుడు అమెను డార్లింగుపద్దకు ఎందుకు పంపాలి. ఇది అమెను ఏదో విధంగా ఆ ముస్లిం యువకునికి అప్పజెప్పడానికి పోలీసుల ఎత్తుగడ కాదా? అని కాశ్మీర్ పండితుల ఆరోపణ అమె పోలీసుల రక్షణలో వుండగా, తల్లిగాని సోదరుడుగాని చూడడానికి అమెకు అనుమతించబడలేదని. కాని, కాంత్‌కు అతని సహోయకులకు అందుకు అనుమతి యివ్వబడిందని మరొక ఆరోపణ. తన ఏకైక కుమార్తెను ఇలా కోల్పోవలసి వచ్చిన విషయాల ఎల్లా నామధూతి మాడడం అవసరమే. పోలీసులు అమెపట్ల వివక్షతతోనే ప్రవర్తిస్తే, వారిపై చర్య తీసుకోవలసిందే. కాని ఈ వ్యక్తిగత విషయాన్ని విపరీతంగ వివాదంచేసి, దానికి మతరూపమిచ్చి, చివరికి అదిశాంతిభద్రతలసమస్యగా తయారు కావడానికి అవకాశమేమున్నది? ఒకవేళ ఆ యువతి తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా గుర్తించే అవకాశం లేకపోతే ఒక హెబియస్ కార్పస్‌రిట్ ద్వారా అమెకు ఆ అవకాశం లభించి వుండేది. అలాగే అమె వయస్సును తెలిపే స్కూలు రికార్డు వున్నట్లు అమెను డాక్టరు వద్దకు పంపాలన్న కోర్టులో వాదించేవు వు డవలసింది. ఎమైనా, దాన్ని మత సమస్య చేయడం మాత్రం చదేం కాకూడదు.

అంతేకాక, దాన్ని అఖిలభారత సమస్య చేయడానికి కాబోలు, బయటినుంచి జనసంఘం వారు కాశ్మీర్ రావడం, పండితుల సమావేశంలో ప్రసంగించడం జరిగింది అలా వచ్చిన జనసంఘం నాయకులలో ప్రొఫెసర్ రామ్‌సింగ్ ఒకరు. బాలకాలం క్రితం ఢిల్లీలో ఇలాంటి సంఘటన సందర్భంలోనే ఆయన పెద్ద ఆందోళన లేవదీయించారు అప్పుడు ఆ ఇంట పేరు రాజ్. ఏకిందర్. ఈ ఇంట పేరు పరమేశ్వరి. కాంత్. అంతే తేడా.

ఈ పరిస్థితిని పాక్ ప్రతేజంగా వుపయోగించుకోవాలని చూస్తున్నాడు. శ్రీనగర్‌లో శాంతి భద్రతలకు భంగం కలగడం వారికే ప్రయోజనకరం. ఈ విషయాన్ని ఉభయ మత వర్గాలవారు గుర్తించడం అవసరం

ఇల్యా ఎరెన్‌బర్గ్ — మానవతమూర్తి భవించిన మహారచయిత

ఇల్యా ఎరెన్‌బర్గ్ (27-1-1891, 31-8-1967) అయిన 76 వ యేట కన్నుమూశారు. ఈ సందర్భంలో, సోవియెట్ ప్రజలు, పత్రికలు, ప్రఖ్యాత రచయిత, పత్రికా రచయిత ప్రమాణ వ్యక్తి శాంతికొరకు నిర్విరామంగా పోరాడిన యోధుడు, సోవియెట్ యూనియన్‌లోనేగాక విదేశాలలో కూడా గుర్తించబడిన ఎరెన్‌బర్గ్ నిర్యాణానికి సంతాపం ప్రకటించడం జరిగింది.

ఎరెన్‌బర్గ్ శతాధిక గ్రంథకర్త. ఆయన అనేక నవలలు, పద్యాలు, వ్యాసాలు కథలు రాజకీయ కరపత్రాలు, యాత్రానుభవాలు, కథలపై వ్యాసాలు రచించారు. ఈ రచనలలో ఒక్కొక్క పుట తిరగవేస్తున్న కొలది కష్టాలతోను, సుఖాలతోను, మిశ్రమ భావాలతోను, విరామం లేకుండా జీవించే ప్రజానికాన్ని అయన దర్శించినట్టు వ్యక్తమవుతుంది. ఎరెన్‌బర్గ్ కూడా తాను సాగించిన ఎడతెగని అన్వేషణలో చాలా చక్కులతో బాధిత వివాదాస్పదమైన మార్గంలో ఎయవించారు, ఆయన రచించిన ప్రతి గ్రంథం కూడా వెలువడినదే తడవుగా తీవ్రమైన చర్చలను రేకెత్తించేది.

ఎరెన్‌బర్గ్ రచనలలో మీరు దేనిని తీసుకొని చదివినా, అది "ఫైవ్ అప్ కమ్యూనార్డు కానీయండి, "లవ్ అప్ జీన్స్" కానీయండి "విత్‌లెస్ నాకింగ్ పర్ బ్రెడ్" కానీయండి, "అవుట్ అప్ కేయాస్" కానీయండి, "ఫాల్ అప్ పారిస్" లేదా "ప్రజలు, సంవత్సరాలు, జీవితం" అనేది కానీయండి - ప్రతి గ్రంథం కూడా ఒక మహత్తర కళాకారుని కుండే పిలుపైన లక్షణంతో నిండివుంటుంది. అదే మానవ జాతిపట్ల వుండే విశ్వాసం, ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో సైనిక పిలేకరిగా పనిచేసి యుద్ధాన్ని గురించి ఎంతో ఎక్కువగా వ్రాసిన ఆ గ్రంథకర్త. తన అంతరాత్మలో చెలరేగిన, విశాలంవల్ల తీవ్రమైన ద్వేషాన్ని పెంచుకున్నారని కనబడుతుంది. శాంతికోసం విద్వేషామంగాను. అత్యంత ఉద్విగ్నతతోను పోరాడినయోధులలో ఎరెన్‌బర్గ్ ఒకరు. ప్రపంచ శాంతి సంఘ సమావేశాలలోను, శాంతి మహాసభలలోను అయిన చేసిన ప్రసంగాలు తీవ్రమైన ఉద్వేగంతో ప్రతిధ్వనించాయి, సహృదయులైన వారందరికీ అయిన గురించి బాగా తెలుసు. అయన పట్ల వారందరికీ విశ్వాసం వుంటుంది. అయిన చేసిన మహత్తర కృషిని వారందరు అభినందిస్తారు. ప్రపంచ శాంతిని సంఘటితపర్చినందుకు అయనకు అంతర్జాతీయ బహుమతి ఇవ్వబడింది.

వర్తమ దేశాల రచయితలకు అయన బ్రాసిన బహిరంగ లేఖలో ఇలా వ్రాశారు: "సామాన్యమైన మానవ ప్రేమను వర్ణించే రచయిత ప్రపంచంలో మన్న ప్రేమికులందరికీ బాధ్యుడవుతాడు ప్రపంచంలో వున్న ఎనిపాల ఇయ్యాలకు, ఉద్యానవనాలకు బాధ్యుడవు డు పక్షిలో మాట్లాడే రచయిత ఎందరిని వి ప్రేమించందరికీ బాధ్యుడవుతాడు. ఈనాడు ఏ రచయిత అయినా మాట్లాడకుండా కూర్చోగలడా? తనవరకు తానే గిరిగీసుకుని కూర్చోగలడా? ఎనిపిల్లలకు మానవ సౌభ్రాతృత్వానికి ప్రాచీన కళాలకు, సంస్కృతికి ద్రోహం చేయగలడా?"

గత సంవత్సరంఇల్యా ఎరెన్‌బర్గ్ జన్మదినం సందర్భంగా పంపిన అభినందన సందేశంలో సోవియెట్ రచయిత్రి జాతినా కెన్ ఇలా వ్రాశారు: "ఈ ప్రపంచంలో తమకు ఎంతమంది మిత్రు లున్నారో అయనకు తెలుసునా? అని నాసందేహం. అయిన ఎప్పుడూ మారిపోకూడ వుండని అనేకమంది ప్రజల జీవితాలను తాను ఎంత లోతుగా తరచాడో అయనకు తెలుసునా? వారి హృదయాలలోను, స్త్రీపురుషులలోను తమ గ్రంథాలు ఎలాంటి అనవాళ్ళను విరిపాయో అయిన ఎరుగుదురా? స్నేహం, కృతజ్ఞత, గౌరవం అనేవి కూడా నత్రతతో కూడిన భావాలు, వాటిని గురించి ఎవరూ తేలికగా మాట్లాడ లేరు ఎరెన్‌బర్గ్ విషయంలో ఇది ఇంకా ఎక్కువగా వర్తిస్తుంది. ఇలాంటివాటిని గురించి పైకిచెప్పుకోడ మనేది అయనకు గిట్టదు"

ఎరెన్‌బర్గ్ తన జీవిత కాలంలో అనేక దేశాలు సందర్శించారు. భారతదేశం కూడా పలా సార్లు సందర్శించారు. భారతదేశంలో తాను చూచిన ప్రదేశాల గురించి, ప్రజల గురించి హృద్యంగమమైన రచనలు చేశారు. అయిన తన గంభీరమైన విగ్రహంతో, దయాస్వభావంతో నారతీయ ప్రజలలో కూడా అనేకమంది హృదయాలను చూరగొన్నారు. ప్రపంచమంతటా వున్న సాహితీవరులు, సహృదయులు అయిన మరణానికి అశ్రువులు రాలక మానరు. ("టాస్")

వార్తలలోనివ్యక్తి

"శివసేన" నాయకుడు

శ్రీ బాలాసాహెబ్ ఠాక్రే

బొంబాయిలోని శివసేన కార్యకలాపాలు దేశమంతటా ఆందోళన కలిగిస్తున్నాయి అది రెచ్చగొడుతున్న పంకుచిత ప్రాంతీయ తత్వం దేశంలోని అన్ని రాజకీయ పక్షాల విమర్శకు గురి అయింది. చివరికి హోమ్‌మంత్రి శ్రీ చావన్ సయితం దాన్ని తీవ్రంగా విమర్శించవలసివచ్చింది. శివసేన కార్యకలాపాలు దేశ సమైక్యానికి, శాంతి భద్రతలకు భంగకరంగా వున్నవని అయన అన్నారు.

కొందరి దృష్టిలో మంచిగాను, చాలా మంది దృష్టిలో చెడుగాను పేరు తెచ్చుకున్న ఈ శివసేన నాయకు డెవరు? ఏమా కథ?

శివసేన నాయకుడు శ్రీ బాలాసాహెబ్ ఠాక్రే అసలు వ్యంగ్యచిత్రకారుడు; పత్రికా రచయిత. ప్రస్తుతం ఈయన "మార్మిక్" అనే మరాఠీ వార పత్రిక సంపాదకుడు. ఈ పత్రిక ప్రచార పతులసంఖ్య 60 వేలు.

శ్రీ బాలాసాహెబ్ ఠాక్రే తండ్రి కూడా పత్రికా రచయితే. ప్రబోధంకర్ అనే కలం పేరుగల అయన అదే పేరు గల మరాఠీ పత్రికకు సంపాదకుడు. ఈయన ఒకప్పుడు మత గురువులకు, మూఢాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించాడు.

శ్రీ బాలా సాహెబ్‌కు ఉన్నత విద్య అంటే అంత అనక్తి వున్నట్టు కనిపించదు. అయిన మెట్రిక్యులేషన్ వరకుకూడా చదువుకోలేదు. పదహారు సంవత్సరాల వయస్సులో వుండగా వ్యంగ్య చిత్రాలను వెయడం ప్రారంభించాడు. "ఫ్రీ ప్రెస్ జర్నల్" ఎడిటరీ శ్రీ సదానంద్ శ్రీ బాలాసాహెబ్‌లోని ప్రతిభను గుర్తించి, అయనను తన పత్రికలో వ్యంగ్య చిత్రకారుడుగా నియమించాడు.

ఒక్క చిన్న సంఘటన ఒక్కొక్కప్పుడు మానవుని మన స్తత్వాన్ని మార్చివేయవచ్చు. శ్రీ బాలా సాహెబ్ "మ్యావిడే" అనే దినపత్రికలో చేరినప్పుడు దానిలోని దక్షిణ భారతీయ పనివారితో తగ్గాడా పడ్డాడు. ఆ పత్రిక వదిలేసి, తన ఇప్పటి వారపత్రిక "మార్మిక్"ను స్థాపించాడు. అంతే! అప్పటి నుంచి అయనకు దక్షిణ భారతీయులంటే ద్వేషం. ఆ ద్వేషమే అయిన నేటి శివసేనను స్థాపించజేసింది. సంకుచితమైన జాతీయ సమైక్యాలకే భంగకరమైన "మహారాష్ట్ర మహారాష్ట్రంకే" అన్న నినాదాన్ని రేకెత్తించజేసింది. "శివసేన" తరపున వకాల్తా తీసుకునేవరకు "మార్మిక్" పత్రికా లేకపోయినా అంతంత మాత్రంగానే వుండేది.

శ్రీ బాలాసాహెబ్ ఠాక్రే వయస్సు 40 సంవత్సరాలు.

—టి

పెత్తందారు

"శుక్రనీతి"

1968 ప్రారంభానికి హోల్డియూ ప్రాజెక్టు పూర్తికాగల సూచన

కలకత్తా, సెప్టెంబర్ 4— హోల్డియూ పోర్టు ప్రాజెక్టు వచ్చే ఆయిదు మాసాలలో ముందే పెట్టాలు తీసుకొని వచ్చే నెలల రాత పోకలకు వీలు కలగగుతుందని ప్రాజెక్టు పనిని పర్యవేక్షించే కలకత్తా పోర్టు కమిషనర్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

హోల్డియాకు ముడి పెట్రోలును తెచ్చే నౌకల నుంచి పైప్ లైన్ల ద్వారా బయటికి పంపే కార్యాగారానికి, ఇంకా తదితర పోర్టులకు 1968 ప్రారంభం నుంచి పరవళ్ళ కార్యక్రమం ప్రారంభం కాగలదని ఈ ప్రతినిధి చెప్పారు.

పల్లెటూళ్ళలో విద్యుచ్ఛక్తి పథకాలు

గాంధీ శతజయంతి నాటికి లక్ష గ్రామాలకు విద్యుచ్ఛక్తి పరవరా జరుగుతుందని ప్రచారం చేశారు ఒంగోలు జిల్లాకాలోని పంచాయతీల అధ్యక్షులు తమ గ్రామాల నుంచి విద్యుచ్ఛక్తి ఫీజును వసూలుచేసి, స్టేట్‌బ్యాంకులో చెల్లించి, డ్రా. లు తీసికొని ఒంగోలు ఎలెక్ట్రిసిటీఇంజనీర్లకు లయంలో ఇవ్వవలసిందిగా పంచాయతీ సమితులద్వారా 1964 లో బహుళ ప్రచారం చేయించారు. ఆ ప్రకారం ఫీజులు వసూలుచేసి డ్రాఫులు తీసికొని ఇంజనీరు ఆఫీసులో ఇచ్చి వాటి సూపరీ పెజరు ద్వారా గ్రామాలలోని "కొట్టు, తూములు" ప్లాసులను కూడా అందజేయడం జరిగింది.

అనాటి ప్రచార దోరణి చూస్తే అప్పటి కన్నుదే గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వబోతున్నట్టనిపించింది. కాని ఇంత వరకు ఆ పథకం ఏమైనదీ అతీగతీలేదు. ప్రచారం చేసి ఫీజులద్వారా డబ్బుమాత్రం వసూలు చేశారు. పథకం మాత్రం శూన్యం.

ప్రభుత్వం శ్రద్ధవహించి ప్రస్తుతం ఆహారం దుస్థితినైనా గమనించి రెండేళ్ళ కిందటనే ఫీజులు చెల్లించి వున్న గ్రామాలకు విద్యుచ్ఛక్తి పథకాలు తయారు చేయించి కనీసం గాంధీ శత జయంతి నాటికైనా సరవరా చేయించగలరని ఆశిస్తున్నాను.

మన్నె సీతారామయ్య,
వర్సంబ్. మేడపెల్లి.

జనవాక్యం

ఇండియన్ మెడిసన్, హోమియో ప్రాక్టీషనర్ల రిజిస్ట్రేషన్ చట్టం

ఆంధ్రకు చెందిన ఆంధ్ర ఆయుర్వేదం హోమియో ప్రాక్టీషనర్ల రిజిస్ట్రేషన్ శుద్ధ (ఇందులో యూనాని ప్రక్షాళ ప్రాక్టీషనర్లు చేరివున్నారు.) తెలంగాణాకు చెందిన ఇండియన్ మెడిసన్ బోర్డు (ఇందులో ఆయుర్వేద, యూనాని, హోమియో ప్రాక్టీషనర్లు చెందివున్నారు.) రెంటికలిసి ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక చట్టాన్ని రూపొందించడానికి, "ఆంధ్రప్రదేశ్ ఇండియన్ మెడిసన్ హోమియో మెడికల్ ప్రాక్టీషనర్ల రిజిస్ట్రేషన్ చట్టం" అనే పేరుతో కొత్త చట్టాన్ని పనికూరా రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూనికి వహించినది.

ఈ చట్టం చేయడానికి 1960 లోనే తలపెట్టి దత్తు చట్టం చేసి అవరణకు తీసుకొనడానికి అనేక అడ్డంకులతో సతమతమై సంక్లిష్టంపులతో ఇంతకాలం గడిపి తుదకు ఆ కమిషన్ అనుమతిని కూడా పొంది వారి పనరణాలన్ని చేర్చి విడ్డిల్లు ముద్రించారు. ఈ చిత్తులు 1964లోనే ముద్రితమై నప్పటికి బయటుపడకుండా పోయింది. నేడు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రిగా శ్రీ వి. వి. నరసింహారావుగారు పదవి స్వీకారం చేసిన తరువాత త్వరలో చట్టంకొరకు ప్రయత్నాలు ప్రారంభమయినాయి.

రాసున్న శీతాకాలం అసెంబ్లీ సమావేశాలలో దీనికి ఒక రూపం రాగలదని తెలుస్తున్నది. గత మే నెల 17వ తేదీనఆంధ్ర ఆయుర్వేద బోర్డు ప్రతినిధులను, ఇండియన్ మెడిసన్ బోర్డు ప్రతినిధులను మంత్రిగారు హైదరాబాద్‌లో తమ కార్యాలయంలో సమావేశపరచి బిల్లు స్వభావాన్ని పరిచయం చేశారు. అప్పుడు బిల్లు స్వరూపమే గమనించని నేమం దీనిని ప్రజాభిప్రాయానికి ప్రచురించవలసిందని. 1956లో చట్టమైన ఆంధ్ర ఆయుర్వేద హోమియో మెడికల్ ప్రాక్టీషనర్ల చిత్తు చట్టాన్ని నాటి ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రజాభిప్రాయానికి ప్రచురించి అభిప్రాయాలు సేకరించిన తరువాతనే చట్టం చేశారని మాచిందాము.

ఈ విషయంలో ప్రభుత్వం విశాల దృష్టితో ఆలోచించవలసిన పనివి. బహుశా జాతీయ సమైక్యం అభిప్రాయం తరువాత పెలకు కమిటీ కూడా ఆలోచించవలసి వుంటుందని తలస్తాము. తరువ

అధికార భాషగా ఇంగ్లీషు కొనసాగింపు

నెహ్రూ హామీలకు అనుగుణంగా బిల్లు పార్లమెంట్ వచ్చే సమావేశంలో ప్రతిపాదన

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వెల్లడి

న్యూఢిల్లీ సెప్టెంబరు 3—

అధికార భాషగా ఇంగ్లీషు కొనసాగింపుపై నెహ్రూ ఇచ్చిన హామీలకు అనుగుణంగా బిల్లును పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రతిపాదించవచ్చునని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నే డిక్కడ చెప్పారు.

"టీచర్స్ డే" సందర్భంగా జరిగే ఉత్సవాలు

నిషేధించాలని ఉపాధ్యాయ సంఘాలు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 4 — రాష్ట్రంలో "ఉపాధ్యాయుల దినోత్సవం" సందర్భంగా నిర్వహించబడే అన్ని ఉత్సవాలను నిషేధించాలని ఉపాధ్యాయ సంఘాలు నిర్ణయించాయి.

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎర్రపోతిరెడ్డి నేడీ విషయాన్ని తెలియజేశారు.

అయితే అయిదవ తేదీన డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని కాస్త జరపనున్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలో గత సంవత్సరం ఉపాధ్యాయుల సంఖ్యను విడికి రు 70 వేలు వసూలైనట్లు ఆయన తెలిపారు.

ఈ మొత్తాన్ని ఉపాధ్యాయుల సంక్షేమానికి వినియోగించడానికి బదులుగా జాతీయ పతాకాలు, కొన్ని పుస్తకాల ముద్రణకు దీనిలో రు 20 వేలను ఖర్చుచేసినట్లు ఆయన తెలియజేశారు.

"ఉపాధ్యాయుల దినోత్సవం" సందర్భంగా రేపు సాయంత్రం అయిదు గంటలకు రవీంద్ర భారతిలో విద్యామంత్రి శ్రీ టి. బి. రామయ్య అధ్యక్షతన ఒక సమావేశాన్ని రాష్ట్ర విద్యాశాఖ ఏర్పాటు చేసింది.

మైనారిటీస్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

వాయిదా

పి. సి. సి. అధ్యక్షుని సలహాపై

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 4 — రేపు ఇక్కడ జరగవలసిన ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కాంగ్రెసు సర్వసభ్య సమావేశాన్ని పి. సి. సి. అధ్యక్షుని సలహాపైన కాలపరిమితి లేకుండా వాయిదా వేశారు.

ఈ విషయాన్ని మైనారిటీస్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జె. పోచయ్య నేడు ప్రకటించారు.

ఈ అసోసియేషన్ కార్యవర్గం నేడిక్కడ గాంధీ భవనంలో సమావేశమై తమ పాదకబాధకాలను ముఖ్యమంత్రికి తెలియజేసే నిమిత్తం ఎనిమిది మంది సభ్యులు గల ప్రతినిధివర్గాన్ని నామినేట్ చేశారు.

వెనుకబడిన తరగతులజాబితాలో క్రైస్తవులనుకూడా చేర్చాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించడానికి ఈ కార్యవర్గం నిర్ణయించింది.

కృష్ణా, గోదావరి జలాల వివాదం

1951 ఒప్పందంపై శ్రీ వావిలాల వ్యాఖ్య

విజయవాడ, సెప్టెంబర్ 4— నదీజలాల పంపిణీ వివాదానికి ఒక శాశ్వతమైన పరిష్కారం కుదిరేంతవరకు కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీ విషయమై మైసూరు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ల మధ్య 1951వ సంవత్సరంలో జరిగిన ఒప్పందమే అమలులో వుండగలదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఇక్కడ చెప్పారు.

పత్రికా ప్రతినిధులతో జరిగిన గోష్ఠిలో శ్రీ వావిలాల పైవిధంగా అన్నారు.

ఇరిగేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వవలసి వున్నందున కృష్ణా, గోదావరి జలాలను విద్యుదుత్పాదన నిమిత్తం పక్కమళి ముఖంగా మహారాష్ట్ర తరలించరాదని మైసూర్ మాజీ మంత్రి శ్రీ హెచ్. ఎం. చెన్నబసప్ప చేసిన సూచనపట్ల శ్రీ వావిలాల హర్షం ప్రకటించారు.

దేశంలో ఆహారం కొరత విపరీతంగా ఏర్పడి వున్న రోజులలో ఇరిగేషన్ ప్రయోజనాల నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌కు తగినంత నీటిని ఇవ్వాలని శ్రీ వావిలాల సూచించారు.

శేషగిరి బైలాయించి పమ్మె సాగిస్తున్న సర్వీస్ ఇంజనీర్లపై ప్రభుత్వం తీసికొన్న తర్వాత రోదనీయమైనదని. అసమంజసమైనదని సెప్టెంబర్ మూడవ తేదీన పెడరల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఇబ్రహీం ఒకసంపటనలో తిరువేంద్రం వార్త.

జూదం నేరంకింద థాయి వైమానిక అధికారి అరెస్టు

బ్యాంకాక్, సెప్టెంబర్ 3— పోలీసులు నిన్న థాయిలాండ్ వైమానికదళం ఎయిర్ వైస్ మార్షల్ ఇంటిపై పోలీసులు దాడిజరిపి జూదం ఆడుతున్నారనే ఆరోపణపై ఎయిర్ మార్షల్ చిట్ దాయిసవాన్ ప్రభాసెన్, ఆయన భార్యతోసహా 59 మందిని అరెస్టుచేశారు.

ఎయిర్ మార్షల్ భార్యమీద, అరెస్టు చేస్తున్న పోలీసుఅధికారిపదవిచేతిని కొరికిందనే మరొక అభియోగాన్ని కూడా మోపారు.

30 మంది పోలీసులు వర్తకుల వలె వేషాలు వేసుకొని జూదం ఆడుతున్న ఎయిర్ మార్షల్ ఇంటికి వెళ్ళినట్లు పోలీసులు చెప్పారు. వైమానిక దళం కమాండర్ ఇన్ చీఫ్ ఇంటికి ఎయిర్ మార్షల్ ఇల్లు కేవలం 100 గజాల దూరంలోనే వున్నదట.

వైమానికదళం సర్వాధికారి ప్రస్తుతం ప్రపంచ పర్యటనలో వున్నారు.

పోలీసులు ఆరు విస్కీల్‌ను, ఒక కత్తిని, 1423 భట్టలను (దాదాపు 20 పౌన్లు) అరెస్టు అయిన వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు.

నేపాల్ రాష్ట్రీయ పంచాయతీ సమావేశం

ఇండియా పార్లమెంటరీ ప్రతినిధివర్గంచే పరిశీలన

ఖట్మండూ, సెప్టెంబర్ 3— నేపాల్ రాష్ట్రీయ పంచాయతీ సమావేశం కార్యశాలపాలన తిలకించిన ప్రస్తుత విదేశ ప్రతినిధి వర్గం గౌరవం భారతీయ పార్లమెంటేరియన్ల ప్రతినిధి వర్గానికి దక్కింది.

అంతకుముందు ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ సంజీవరెడ్డి పంచాయతీ చైర్మన్‌తో చర్చలు జరిపారు. ఇండియా ప్రతినిధివర్గం నేపాల్ ప్రధానిని, ఉపప్రధానిని కూడా కలుసుకొన్నారు.

అదనపు భూమిశిస్తు బిల్లుకు వ్యతిరేకంగా నిరసన వారం

11 వ తేదీ నుంచి జరపాలని రైతులకు రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, సెప్టెంబరు 3—

అదనపు భూమిశిస్తు బిల్లుకు వ్యతిరేకంగా ఈ నెల 11వ తేదీ నుంచి 18వరకు జరిగే నిరసన వారంలో పాల్గొన వలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేస్తూ 18వ తేదీన శాసనసభవద్ద బ్రహ్మాండమైన ప్రదర్శన జరపాలని రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గం నిర్ణయించింది.

రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గం అత్యవసర ప్రత్యేక సమావేశం ఈ రోజు సాయంత్రం శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగారి ఇంట్లో జరిగింది. రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి లక్ష్మన్న అధ్యక్షత జరిగింది.

అదనపు భూమిశిస్తు బిల్లు సమస్యాన్ని, ముఖ్యంగా రైతులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నదని, రైతుల శ్రేయస్సే స్వతంత్రపార్టీ లక్ష్యమని, కిసాన్ ఆందోళన జరపడానికి ప్రతిపక్షాలు ముందుకు వస్తున్నందుకు, విధ పక్షాలవారితోకలిసి సంయుక్త కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేయడానికి శ్రీ లక్ష్మన్నకు అధికారమిస్తూ తీర్మానించారు.

రాష్ట్ర కార్యవర్గం తీసుకొన్న ఈ చర్యను కేంద్రపార్టీ అమోదించాలని కోరారు.

రాష్ట్ర స్వతంత్రపార్టీ విలువనందుకొని, గత నెల 16 నుంచి 23 వరకు అదనపు భూమిశిస్తుకు విరసనగా సంతకాలు సేకరించి కలెక్టర్ద్వారా ప్రభుత్వానికి మెమొరాండాలు సమర్పించిన రైతులను కార్యవర్గం మరొక తీర్మానంలో అభినందించింది.

ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాలని నిర్ణయించినందుకు అన్ని ప్రతిపక్షాలను అభినందించారు.

విజయవాడ, పట్టణానికి ప్రత్యేకమైన జిల్లా ప్రతిపత్తిని కల్పిస్తూ, స్వతంత్రపార్టీ శాఖకు జిల్లాస్థాయిని కల్పించాలని నిర్ణయించారు.

కచ్ సముద్రప్రాంతంలో పాకిస్తానీ బోట్లు

రాజ్‌కోట, సెప్టెంబర్ 3— కచ్ సముద్ర ప్రాంతంలో రెండు పాకిస్తానీ బోట్లు ఆగస్టు రెండవ వారంలో కన్పించాయి, ఈ బోట్లలో పరిహద్దు ప్రాంతాలలో ఉన్న కొన్ని కుటుంబాలు పాకిస్తానుకు వెళ్ళిపోయాయట.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ బోర్డును రద్దుచేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్టు వ్యాయ, సమాచార శాఖ మంత్రి ఎస్. ఎల్. యాదవ్ తెలియజేశారు.

అంతుపొంతులులేని వియత్నాం యుద్ధం

ప్రెసిడెంట్ జాన్సన్ విధానాలపట్ల అమెరికన్లలో పెరుగుతున్న అసంతృప్తి

వాషింగ్టన్, సెప్టెంబర్ 4—

సైనికంగా ఎంత కృషి చేసినా, ఎన్ని త్యాగాలు చేసినా, త్వరలోనే అంతమయ్యే జాడ కన్పించని వియత్నాం యుద్ధంపై అమెరికాలో అసంతృప్తి హెచ్చుతున్నది.

అమెరికా ప్రభుత్వపు వియత్నాం విధానాన్ని ప్రజలు హర్షించలేకుండా ఉన్నారు. ప్రతిపక్షమైన రిపబ్లికన్‌పార్టీ త్వరలో ఈయుద్ధాన్ని అంతం చేయాలని కోరుతున్నది.

వచ్చే సంవత్సరంలో జరుగనున్న అధ్యక్ష ఎన్నికకు "వియత్నాం యుద్ధాన్ని త్వరగా అంతమొందించడం" ప్రధాన ప్రధానాంశంగా రిపబ్లికన్ పార్టీ తీసుకుంటున్నది.

కడచిన వారంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ పోల్‌లో జాన్సన్ పదకొండేళ్ళ తగ్గుతున్నట్టు స్పష్టమవుతున్నది. ఇది ఒక్కటేకాక వర్తకులహాలు, కొత్త పన్నుల భారం కూడా అమెరికాఅధ్యక్షుని విధానాలపై అసంతృప్తిని వ్యాపింపచేస్తున్నవి.

వియత్నాం నుంచి అమెరికా వైదొలగాలని, వియత్నాం యుద్ధాన్ని త్వరగా అంతమొందించాలని అమెరికాప్రజలలో మూడింట ఒకవంతు మంది కోరుతున్నారు.

దక్షిణవియత్నాంలో ఎన్నికల అనంతర స్థితి

సైగాన్, సెప్టెంబర్ 4— దక్షిణవియత్నాంలో అధ్యక్ష ఎన్నికలు ముగిసిన తర్వాత తమ ఓటమి, గెల్పుల గురించి ప్రస్తుత అధ్యక్షి థియూ మినహా ఎవరు ఎట్టి ప్రకటనలను చేయలేదు. పోటీ చేసిన వారంతా నెలరోజులు ప్రచారంలో అలసిపోయి విశ్రాంతితీసుకుంటున్నట్టుతన్పిస్తున్నది.

24 దేశాల నుంచి వచ్చిన పరిశీలకులు ఈ ఎన్నికలను తిలకించారు.

నిన్న జరిగిన ఎన్నికలలో రిజిస్టరయిన ఓటర్లలో 83 శాతం పోల్ చేశారు. ఈ ఓటింగ్ గత సంవత్సరం రాజ్యాంగ నిర్ణయ సభకు జరిగిన ఎన్నికలలో కంటే 22 శాతం అధికం.

నిన్న వియత్కాంగ్ దాడులవల్ల 49 మంది పౌరులు మరణించారు. 204 మంది గాయపడ్డారు.

ఉత్తర ప్రాంతంలోని క్యాంగ్ నామ్ రాష్ట్రంలో రెండు గ్రామాలనుంచి 277 మంది పౌరులను వియత్కాంగ్‌లు అపహరించుకొని వెళ్ళారట.

దక్షిణ వియత్నాంలోని అయిదు ఉత్తర రాష్ట్రాలలోని ప్రజలు నిన్నటి ఎన్నికలలో అధికంగా పాల్గొన్నారట. నిన్న సైగాన్‌లో ఒక పోలింగ్ బూత్‌వద్ద జరిగిన ప్రేలుడులో 24 మంది పౌరులు గాయపడ్డారు.

వియత్కాంగ్ గెరిల్లాల దాడులు

బిన్‌దిన్ రాష్ట్రంలో సైనికమోటారీ శకటాలపై వియత్కాంగ్ గెరిల్లాలు పొంచి వుండి దాడిచేయగా ఎనిమిదిమంది అమెరికా సైనికులు చనిపోయారు. 18 మంది గాయపడినారు.

గెరిల్లాలు మెషిన్‌గన్‌లు, పిరంగులతో దాడిచేశారు. ఉత్తరవియత్నాం స్థావరాలపై నిన్న అమెరికా విమానాలు దాడిచేశాయి.

అమెరికా దౌత్య ప్రతినిధి అభిప్రాయం

దక్షిణ వియత్నాం అధ్యక్ష ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని సైగాన్‌లోని అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికలలో 83 శాతం ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారని, ఇది గమనార్హమైన విషయమని ఆయన అన్నారు.

తాము ఈ ఎన్నికలలో గెలిచిన వారిని ఎప్పుడు కలిసేది చెప్పలేమని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ బంకర్ తెలిపారు.

150 మంది మిజో దుండగుల అరెస్టు

మణిపూర్ ప్రాంతంలో పోలీసుల దాడి ఫలితంగా

ఇంఫాల్, సెప్టెంబర్ 3— మణిపూర్‌లోని చురాచాంద్‌పూర్ సబ్ డివిజన్‌లో ఆగస్టు 28 నుంచి 31 వ తేదీ వరకు జరిపిన దాడులలో పోలీసులు 150 మంది మిజోలను అరెస్టు చేశారు. వీరిలో అధిక సంఖ్యాకులు మిజో దుండగులు.

సబ్‌డివిజన్ నుంచి తిరిగివచ్చిన పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ మొహీంద్రసింగ్ మణిపూర్ రైఫిల్స్ రెండోయి, కోయిపూజంగ్ గ్రామాలపై దాడిచేసినట్టు తెలియజేశారు.

ఈ దాడులలో పెద్దఎత్తున ఆయుధాలను, ఆయుధ సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సింగరేణి గనులకు వ్యాగెన్‌ల సరఫరా

హైదరాబాద్, సెప్టెంబర్ 3— సింగరేణి కాలరీస్‌కు భారత రైల్వేలు ఈ నెల 20 నుంచి పది రోజుల పాటు సరఫరా చేసిన వ్యాగెన్లను వినియోగించుకో లేకపోవడంవల్ల 401 వ్యాగెన్‌లు రోజూ నష్టమైనాయని సౌత్ సెంట్రల్ రైల్వేవారు ఒక ప్రకటనలో తెలిపారు.

విదేశాలలోని భారతీయులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— ప్రస్తుతం విదేశాలలో దాదాపు 40 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నట్టుకేంద్ర కార్మికశాఖ మంత్రిత్వశాఖకు చెందిన లేబర్ బ్యూరో వేసికొనిన వివరాలు వెల్లడిస్తున్నవి.

దాదాపు పదిలక్షలమంది భారతీయులు గల సింహళాన్ని మినహాయిస్తే (సింహళం భారతీయులలో అధిక సంఖ్యాకులు 1964 లో జరిగిన ఇండో సిలోన్ ఒప్పందం ప్రకారం తిరిగి స్వదేశం చేరనున్నారు.) వలస పోయిన భారతీయుల సంఖ్య మలేసియాలో ఎక్కువ.

మలేసియాలో భారతీయుల సంఖ్య 807 వేలు. ఇది 91 లక్షల మలేసియా మొత్తం జనాభాలో తొమ్మిదవ శాతం.

విదేశాలలో ఎక్కువశాతం భారతీయ జనాభావున్న దాటిలో మారిషస్ రెండవది అగ్రస్థానం. ఆ దీవులలోగల 7,33,800 మంది జనాభాలో భారతీయులు 4,32,750 మంది అంటే 67.7 శాతం.

ఫిజీ దీవులలో (జనాభా 469,934) కూడా ఇతరులకంటె భారతీయులదే (2,35 338) అగ్రస్థానం. బ్రిటిష్ గయానా (6,21,336) జనసంఖ్యలో కూడా 48 శాతం ఇండియా మంచి వెళ్ళినవారే.

కాశ్మీర్ ప్రజలలో అపోహలు తొలగింపు

ఢిల్లీ తిరిగివచ్చిన తర్వాత హోంమంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— జమ్ము, కాశ్మీర్‌లో ఇటీవల జరిగిన సంఘటనల ఫలితంగా ప్రజలలో ఏర్పడిన అనుమానాలను తొలగించడానికి దక్షిణదేశాలకు గైకొనాలని కేంద్రహోంమంత్రి శ్రీ నందన్ వేడికడ్డ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

జమ్ముమంత్రి శ్రీ నందన్ న్యూఢిల్లీ తిరిగివచ్చిన తర్వాత ప్రధాని ఇందిరా గాంధీకి ఇతర మంత్రివర్గ సహచరులకు శ్రీనగర్‌లో తన పర్యటనను గురించి వివరించారు.

శ్రీ నందన్ జమ్ములో సందర్శించిన పత్రికా ప్రతినిధి వర్గాలతో సహా పెక్కు పత్రికా ప్రతినిధి వర్గాలను కలుసుకొన్నారు.

శ్రీనగర్‌లో ఆయన పర్యటన వర్యవసానంగా హిందూ కార్యాచరణ సంఘం తమ ఆందోళనను విరమించింది.

పత్రికా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నందన్ జమ్ము, కాశ్మీర్‌లో వివిధ మతాల మధ్య సహృద్భావం పెంచడానికి తిరిగి నెలకొనగలదనే ఆశాభావం వెలిబుచ్చారు.

కొన్నిప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ప్లెబిసైట్ ప్రచారోద్యమం చేసే వారితోసహా ముస్లిం నాయకులందరు ఇటీవల కల్లోలం సందర్భంలో "చాలా పరిగా" వ్యవహరించారనిఅన్నారు.

కాశ్మీర్‌లో మత సంపర్కణలు లేవని కాశ్మీర్‌కు, రాంచీకి అదేశేడా అని ఆయన అన్నారు.

మత తత్వంతోకూడిన పార్టీలను ఏర్పరచాలని మీరు ఆలోచిస్తున్నారా అని ప్రశ్నకు సమాధానంగా మొదట ఏది మత పార్టీ అని నిర్ణయించడం కష్టమని, రెండవది చట్టం ద్వారా వాటి కార్యక్రమాలను నిషేధించడం సాధ్యంకాదని ఆయనన్నారు.

ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన అల్లర్లలో బయటివారి ప్రమేయం ఉన్నట్టు మీరు భావిస్తున్నారా అనేప్రశ్నకు సమాధానంగా తాను కూడా బయటివాడినేనని శ్రీనందన్ అన్నారు. అదిగాక ప్రతిచిన్న సమస్యలోను ఇతరుల జోక్యాన్ని చూడడం తనకు ఇష్టంలేదని ఆయన అన్నారు.

ఈ పరిస్థితులలో పేక్ అల్లర్లను విడుదలచేయడంవల్ల కాశ్మీర్‌లో ఉద్రిక్తతను తగ్గించగలరని మీరు భావిస్తున్నారా అన్న ప్రశ్నకు సమాధానంగా ప్రజలలోని ఒక వర్గంలో ఈ అభిప్రాయం ఉందడం తాను గమనించినట్టు కేంద్ర హోం మంత్రి అన్నారు కోర్టు తీర్పు ఇచ్చే వరకు కూడా ఉభయమతాలవారికి ప్రశాంతంగా వుండాలని వారు కోరినట్టు ఆయన చెప్పారు. రెండువర్గాలవారు ఒకరిపట్ల ఒకరు స్నేహపాత్రతను ప్రదర్శించుకుంటున్నట్టు ఆయన చెప్పారు.

గుయెన్ వాన్ థియూ దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్‌గా ఎన్నిక

సైగాన్, సెప్టెంబర్ 4— దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్‌గా లెఫ్టినెంట్ జనరల్ గుయెన్ వాన్ థియూ ఎన్నికైనట్టు ప్రకటించారు.

హనాంగ్ పట్టణ ప్రాంతాలలో హెచ్చు ఓట్లురాగా, థియూకు గ్రామప్రాంతాలలో అధికంగా ఓట్లు వచ్చినట్టు తెలుస్తున్నది

నైజీరియా అంతర్యుద్ధం

బయాఫ్రా స్వాధీనానికి ఫెడరల్ సైనికుల పోరాటం

లాగోస్, సెప్టెంబర్ 4 — బయాఫ్రాలో తిరుగుబాటు అణచివేతకై నైజీరియా ప్రభుత్వం విమాన దాడులు, వైమానికదాడులను పూర్తిగా వినియోగించి దాడులున్నది

నైజీరియా ఫెడరల్ సైనికులు బయాఫ్రాపై నాలుగువేపుల దాడి ప్రారంభించారు. పశ్చిమపరిహద్దులో ఓర్వట్టణానికి తూర్పుగా ఇరువది మైళ్ళ దూరంలో వున్నారు. మధ్య పశ్చిమంలో బెనిన్‌కు 63 మైళ్ళ దూరంలో గల ఔచి పమీపంలోకి కూడా ఫెడరల్ సైనికులు చేరుకొన్నారు. కొస్తా ప్రాంతంలోను, దానికి దక్షిణ మూలద్వారంవద్దకల బానీపరిలోను ఫెడరల్ సైనికులు దిగారు.

ఎన్‌సుకా రంగంలో కూడా ఫెడరల్ సైనికులు తీవ్రంగా పోరాడుతున్నారు. ఓనికి మూడు మైళ్ళు తూర్పుగా గల యోకో అలుమోనాను వారు స్వాధీనపరచుకున్నారు.

ధాన్య సేకరణ, పంపిణీ విధానం

పరిశీలనకు రాష్ట్ర మంత్రివర్గంచే ఉపసంఘం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 4—ధాన్యసేకరణ రేషనింగ్ మొదలగు అంశాలపై ఒక విధానాన్ని రూపొందించడానికి రాష్ట్రమంత్రివర్గం నేడొక ఉపసంఘాన్ని నియమించింది.

రాష్ట్ర మంత్రివర్గం నేడిక్కడ సమావేశమై రాష్ట్రంలో ఆహార పరిస్థితి గురించి చర్చించింది.

మంత్రివర్గం నియమించిన ఉపసంఘంలో శ్రీయుతులు వి. బి. రాజు, విజయభాస్కరరెడ్డి, జె. వి. నరసింగరావు, పి. తిమ్మారెడ్డి, రాజమింగరాజు, ఇబ్రహీం అలీఅహ్మద్‌లు వస్తారు.

వార్తాపత్రికలో గుత్తాధిపత్య ధోరణులు

ప్రెస్‌కౌన్సిల్ పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4— దేశంలోని వార్తాపత్రికలలో గుత్తాధిపత్య ధోరణులను గురించి ప్రెస్‌కౌన్సిల్ పరిశీలనను ప్రారంభించింది.

ఈ సమస్యకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ప్రెస్‌కౌన్సిల్ ఒక ప్రశ్నావళిని వర్క్యులేటుచేసింది.

ఈ ప్రశ్నావళికి సమాధానాలను తీసుకొనడానికి గడువును అక్టోబర్ 31 వ తేదీ వరకు పొడిగించినట్టు ఒకపత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

సిల్చార్ నుంచి ఇంఫాల్‌కు రోడ్డు

ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంస్థ సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— సిల్చార్, ఇంఫాల్‌ల మధ్య కొండప్రాంతాల నుంచి రోడ్డు నిర్మాణానికి కావలసిన సామగ్రిని ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘం త్వరలో సంపన్నమవుతుంది.

ఈ రోడ్డు నిర్మాణాన్ని గురించి అయిదేళ్ళక్రితం ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక వివయాల సంస్థ సర్వేచేసి, ఆ రోడ్డు నిర్మాణానికి తాత్కాలికంగా పది లక్షల డాలర్ల విలువచేసే యంత్ర సామగ్రి అవసరమని సిఫారసు చేసింది.

"ఆంధ్రభూమి" నిబ్బందిపట్ల సానుభూతిగా "దక్కన్ క్రానికల్" ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్, సెప్టెంబర్ 4 — గత మూడు రోజులుగా సమ్మెచేస్తున్న "ఆంధ్రభూమి" ఉద్యోగులపట్ల సానుభూతిగా "దక్కన్ క్రానికల్" ఉద్యోగులు నేడు సమ్మెచేశారు.

ఆకాశవాణి ద్వారా వాణిజ్య ప్రకటనలు

ప్రతిపాదనను విరమించాలని ప్రభుత్వానికి అఖిలభారత పత్రికాసంపాదకుల సభ విజ్ఞప్తి

హైదరాబాద్ సెప్టెంబర్ 3—

ఆకాశవాణిలో వాణిజ్య ప్రకటనలను ప్రవేశపెట్టే ప్రతిపాదనను విరమించాలని అఖిల భారత వార్తా పత్రికా సంపాదకుల మహాసభ నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

రేడియోలో వాణిజ్యప్రకటనల ప్రసారంపై "డెయిలీతాన్" ఎడిటర్ శ్రీ విశ్వనందగుప్తా తెలిపిన తీర్మానాన్ని ఈ సమావేశంలో ఆమోదించారు. ఈ మహాసభ నేడుముగిసింది.

పత్రికలు ఏకగ్రీవంగా ప్రతిపాదించినప్పటికి, ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొనడాన్ని గర్హిస్తూ, రేడియో ప్రజలకు విద్య, వినోదాలను తలిగించే సాధనమేనని ఆ తీర్మానంలో వివరించారు.

వార్తాపత్రికలు ముఖ్యంగా తక్కువ పర్యుక్యలేవన్. అదాయంకల పత్రికలు, రేడియోద్వారా వాణిజ్య ప్రకటనలు ప్రసారం చేస్తే, ఆ పత్రికలు కొంత ఆదాయాన్ని కోల్పోగలవని మహాసభ వివరించింది.

దేశంలో సాంస్కృతిక జీవితంలో ప్రాముఖ్యతకల రేడియోను వాణిజ్యరూపానికి మార్చడంపట్ల తీవ్రఆందోళన వ్యక్తం చేశారు.

యు. పి. లో మధ్యంతర ఎన్నికల ప్రతిపాదన

సంయుక్త విధాయక దళాలలోని పార్టీల భిన్నాభిప్రాయాలు

లక్నో, సెప్టెంబర్ 3— ఉత్తర ప్రదేశ్‌లో మధ్యంతరం ఎన్నికలు జరగాలన్న ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నిన్న చేసిన ప్రతిపాదనపై పాలకపక్షమైన సంయుక్త విధాయక దళాలలోని వివిధపార్టీల వారు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ఈప్రతిపాదనను స్వతంత్ర కమ్యూనిస్టుపార్టీలు మినహా సంయుక్త విధాయక దళాలలోని మిగతా పక్షాలన్నీ వ్యతిరేకించినవి. దీనిపై పి. ఎస్. పి. నాయకుడు ఎవరూ వ్యాఖ్యానించలేదు.

ఈ సందర్భంలో సంయుక్త విధాయక్ దళాలలోని వివిధపార్టీల నాయకులు ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకున్నారు.

సంయుక్త విధాయక్ దళాలలో వివిధ పక్షాలమధ్య విభేదాలు తలెత్తినవని, దీనికి మధ్యంతరపు ఎన్నికలు ఒక్కటే పరిష్కార మార్గమని స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ భగవతీప్రసాద్ సింగ్ వ్యాఖ్యానించాడు.

సంయుక్తవిధాయక్‌దళాలలో కొన్ని పార్టీలు సక్రమంగా వ్యవహరించకపోతే మధ్యంతరపు ఎన్నికలతప్ప ప్రత్యామ్నాయ మార్గంలేదని మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ రమేష్ సిన్హా చెప్పారు.

అయితే సంయుక్త విధాయక్‌దళాలలో మెజారిటీ పార్టీఅయిన జనసంఘ్ మాత్రం శ్రీ చరణ్ సింగ్‌ప్రతిపాదనను బలపరచలేదు

మధ్యంతరం ఎన్నికలు జరగాలని ముఖ్యమంత్రి చేసిన సూచన పరోక్షంగా లేదని సంయుక్త పోలీసు పార్టీ ప్రతినిధి అన్నారు.

కాశ్మీర్‌లో తిరిగి ప్రశాంత పరిస్థితి

మంత్రివర్గ సమావేశంలో శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3— కేంద్రమంత్రివర్గం నేటి ఉదయం, సాయంత్రం జరిగిన రెండు సమావేశాలలో ఎక్కువ కాలాన్ని ప్రభుత్వ విదేశాంగ విధానం పరిశీలనకు వినియోగించారు.

కాశ్మీర్‌నుంచి తిరిగివచ్చిన హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ కాశ్మీర్‌లో శాంతి, భద్రతల పరిస్థితిని గురించి వివరించారు.

కాశ్మీర్‌లో పరిస్థితి అదుపులోకి వచ్చినదని, మామూలు పరిస్థితులు ఏర్పడినవని ఆయన తన సహచరులకు చెప్పినట్టు తెలుస్తున్నది.

విదేశాంగ విధానానికి సంబంధించిన ప్రధానాంశాలన్నింటిపై మంత్రివర్గం సమగ్రంగా చర్చించింది.

అంతర్జాతీయ వ్యవహారాలపై మంత్రివర్గం ఇంత ఎక్కువసేపు చర్చించడం ఇదే ప్రథమం.

పెక్కు ప్రసంగసమస్యలవల్ల ఇండియా పై జరిపిగురించి ప్రధాని ఇందిరా గాంధీ ఇంగిలాండ్ విదేశాంగమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లాలు వివరించారు.

పశ్చిమ ఆసియా సమస్యపై ఇండియా పై జరిపిగురించి ప్రముఖంగా చర్చించినట్టు తెలుస్తున్నది

మంత్రులపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలన జరపడానికి లోక్‌పాల్ సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదనను హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం వ్యతిరేకించినట్టు తెలుస్తున్నది.

పశ్చిమ ఆసియాలో రష్యా సైనిక స్థావరాలు

అరబ్ రాజ్యాలను కోరినట్టువార్త

కార్టూమ్, సెప్టెంబరు 3—పశ్చిమఆసియాలో సైనికస్థావరాలు నెలకొల్పడానికి తమకు అనుమతివ్వవలసిందిగా కొన్ని అరబ్ రాజ్యాలను సోవియట్ యూనియన్ కోరినట్టు ఇటీవల ముగిసిన అరబ్‌రాజ్యాల శిఖరాగ్ర సభా వర్గాలద్వారా తెలుస్తున్నది.

తమ స్థావరాలను నెలకొల్పడానికి అనుమతివ్వవలసిందిగా కొన్ని అరబ్ రాజ్యాలను సోవియట్ యూనియన్ కోరినట్టు తెలుస్తున్నది.

పశ్చిమ ఆసియాలో ఇటీవల జరిగిన పోరాటంలో తమకు తగిన సహాయం అందజేయ లేదన్న విమర్శకు సమాధానంగా తమకు సైనికస్థావరాలు లేనందువల్ల సహాయం చేయలేకపోయామని రష్యా చెప్పినట్టు తెలుస్తున్నది.

మధ్యధరా సముద్రంలో అమెరికాకు స్థావరాలు వున్నవని, అమ

భద్రతా సంఘం రహస్య సమావేశాలు

విదేశాంగ మంత్రుల స్థాయిలో తరచు జరుపుతూ వుండాలని ఉథాంట్ ప్రతిపాదన

"అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి అది దోహదకరం"

న్యూయార్క్, సెప్టెంబరు — 4

కొన్ని ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి అప్పుడప్పుడు విదేశాంగ మంత్రుల స్థాయిలో భద్రతా సంఘం రహస్య సమావేశం జరుగాలని సమితి కార్యదర్శి ఉథాంట్ సూచించ సంకల్పించినట్లు దౌత్య వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈతరహా ప్రథమ సమావేశం ఈ నెల చివర భాగంలో జరగవచ్చునని ఈ నెల 19వ తేదీ నుంచి ప్రారంభకానున్న సమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరవడానికి అనేక దేశాల విదేశాంగ మంత్రులు ఇక్కడికు రాగలరని భావిస్తున్నారు.

అసెంబ్లీ వార్షిక సమావేశాలలో ఉథాంట్ తన కొత్త సూచన గురించి ప్రస్తావించగలరని తెలుస్తున్నది.

ఉథాంట్‌కు పూర్వం వున్న సమితి కార్యదర్శు లిద్దరు కూడా ఇట్టి ఉన్నత స్థాయి సమావేశాలు జరగాలని సూచించినప్పటికి పచ్చన్నయుద్ధవాతావరణం దృష్ట్యా అట్టి సమావేశాలు సాధ్యపడలేదు.

ఇప్పుడైనా అట్టి సమావేశం జరిగడం సందేహాస్పదం.

భద్రతాసంఘంలో కొమింటాంగ్ చైనాకు వ్యతిరేకత వున్నది. కొమింటాంగ్ చైనాను రష్యా, మరికొన్ని దేశాలు గుర్తించలేదు అందుచేత కొమింటాంగ్ ప్రతినిధి పాల్గొనే సమావేశంలో అంతర్జాతీయ సమస్యలను చర్చించడానికి రష్యా, తదితర దేశాలు విరకరించవచ్చు.

రహస్య సమావేశానికి సంబంధించిన అజెండా రూపొందించడం కూడా చిక్కులతో కూడుకొనివుంది. కొన్ని రాజ్యాలు చర్చించడానికి సమస్యలను ప్రదర్శించే సమస్యలను అజెండాలో ప్రస్తావించకుండావుండాలని ఈ సందర్భంలో సమితి వర్గాలవారు భావిస్తున్నారు.

తన ప్రతిపాదనగురించి ఉథాంట్ కొన్ని దేశాల ప్రతినిధివర్గాలతో ఇష్టాగోష్ఠి సంప్రతింపులలో సూచించారని, అయితే కొత్త ప్రతిపాదనలపట్ల ఆసక్తి ప్రదర్శించడంగాని వ్యతిరేకించడంగాని జరగలేదని తెలుస్తున్నది.

ఏలూరు కాకినాడ, పశ్చిమగోదావరి, రాజమండ్రి భీమవరం, విజయవాడ గుంటూరు ఒంగోలు నెల్లూరు, తిరుపతి, మదనపల్లి కడిరి మరియు ఊరూరులకు పిలుపు

మీఅబ్బులన్నింటికి ఉరాజ్ ఎండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతిని సంప్రదించండి

ఏలూరు : 5 సెప్టెంబరు (ఉ॥ 7.30 నుండి సా॥ 5.00) వసంత మహల్ లాడ్జి ఫోన్ 90.ఎ.

కాకినాడ : 6 సెప్టెంబరు (ఉ॥ 7.30 నుండి సా॥ 6.00) మోడరన్ కేఫ్ లాడ్జి, వల్లభాయ్ పిడి. ఫోన్: 261.

పశ్చిమగోదావరి : 7 సెప్టెంబరు (ఉ॥ 7.30 నుండి మ॥ 1.00. సా॥ 4.00 నుండి రా॥ 7.00) హోటల్ పూటి డాబా గార్డెన్స్. ఫోన్: 2331

రాజమండ్రి : 8 సెప్టెంబరు (ఉ॥ 7.30 నుండి సా॥ 5.00). శాంతివిహార్. బోర్డింగ్ & లాడ్జింగ్. ఫోన్: 267

భీమవరం : 9 సెప్టెంబరు (ఉ॥7 30 నుండి సా॥ 5.00). శంకరి కేఫ్. తాలూకా ఆఫీసు రోడ్. ఫోన్: 118.

విజయవాడ : 10 సెప్టెంబరు. (ఉ॥ 7.30 నుండి మ॥ 1.00. సా॥ 4 00 నుండి రా॥ 7.00) వెల్కం హోటల్, సుమతీ బిల్డింగ్స్, గాంధీనగర్. ఫోన్: 3286

గుంటూరు : 11 సెప్టెంబరు (ఉ॥ 7.30 నుండి మ॥ 1.00. సా॥ 4.00 నుండి రా॥ 7.00) ఉదయ శ్రీకృష్ణ భవన్, నేపన్ రోడ్. ఫోన్: 181.

ఒంగోలు : 12 సెప్టెంబరు (ఉ॥ 7.30నుండి సా॥ 5.00) హోటల్ అలిబాస్, జి.టి. రోడ్. ఫోన్: 171.

నెల్లూరు : 13 సెప్టెంబరు (ఉ॥ 7.30 నుండి సా॥ 5.00, శ్రీ కోమలా లాడ్జి (కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కెదురుగా ఫోన్: 376

తిరుపతి : 14 సెప్టెంబరు (ఉ॥ 7.30 నుండి సా॥ 5.00) దాలాజీ లాడ్జి, ఫోన్: 4.

మదనపల్లి : 15 సెప్టెంబరు (ఉ॥7.30 నుండి సా॥ 5.00, లక్కీ హోటల్

కడిరి : 16 సెప్టెంబరు (ఉ॥ 7.30 నుండి సా॥6.00) శాంతి విహార్ లాడ్జింగ్ హౌస్ హైరోడ్. ఫోన్: 242

చిత్తూరు : 17 సెప్టెంబరు (ఉ॥ 7.30నుండి సా॥ 6.00). శాంతి విహార్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, హైరోడ్. ఫోన్:242

వీరు తమ జీవితం కూడా అర్పణముకాకుండుటకు విమానంలో ప్రయాణం చేయుదురు. వైద్య కార్యక్రమం గుర్తుంచుకొని వారినొప్పి పైద్యులహో పొందండి.

గుండె జబ్బులు భగందరము కీళ్ళ నొప్పులు • నరముల దౌర్బల్యము మూర్ఛ • ఉబ్బసము • జీర్ణకోశ వ్యాధులు • అతి మూత్రము మూలవ్యాధులు • ఏవర క్తములు శ్వేతకుష్ఠు • నేత్ర వ్యాధులు ఇతర రకములైన అనేక వికారములకు

KALPA PHARMACY,
NAVRATNA CHOWK,
JULLUNDUR CITY, Punjab
KP-NP 12L

రెడ్‌గార్డ్స్‌కు చౌ ఎన్-లై ఆదేశం

స్వస్థలాలకు వెళ్ళిపోవలసిందని ఉత్తర్వు

హాంకాంగ్, సెప్టెంబరు 4— రెడ్ గార్డ్స్‌కు వారి వారి స్వస్థలాలకు తరలిపోవలసిందిగా చైనా ప్రధాని చౌ ఎన్‌లై విన్న ఉత్తర్వు చేశారు.

గ్రామీణ ప్రాంతంలోను, రాష్ట్రాలలోను సాయుధ సంఘర్షణలను నివారించడానికి ప్రధాని ఈ ఉత్తర్వు జారీచేసినట్లు భావిస్తున్నారు.

చైనా విముక్తి దళాలకు చెందిన సైనికులు కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ మావోకు విధేయులై వుండాలని సైనిక దళాల దినపత్రిక తిరిగి విన్న విజ్ఞప్తి చేసింది.

పీకింగ్‌లో మొన్న జరిగిన ప్రత్యేక సమావేశంలో చైనా అధినాయకులు కూడా రెడ్‌గార్డులు ఒక విజ్ఞప్తి చేస్తూ, విద్యార్థులను తిరిగి వెళ్ళిపోవలసిందని అభ్యర్థించారు.

అల్పయోగం చేయరాదని పీకింగ్ రెడ్ గార్డ్సును తీవ్రంగా హెచ్చరించడం జరిగింది.

పీకింగ్‌లోని బ్రిటిషు రాయబార కార్యాలయాన్ని తగులబెట్టడం దృష్ట్యా రెడ్ గార్డ్సును ఈ విధంగా మందలించడం జరిగింది లే డీ లెయిసూ లేదు.

సూయెజ్ మూసివేత ఫలితంగా సర్‌చార్జి

బ్రిటిష్ నౌకా కంపెనీలచే స్వల్పంగా తగ్గింపు

లండన్, సెప్టెంబరు 4— ఇండియా పాకిస్తాన్లకు సముద్ర రవాణా చేసే బ్రిటిష్ నౌకా సంస్థలు సూయెజ్ కాలువ మూసివేత కారణంగా విధించిన సర్ చార్జిని కొంత తగ్గించాయి

సెప్టెంబరు 5 వ తేదీ నుంచి ఇండియా పాకిస్తాన్లకు రవాణా చేసే సరుకులపై 17 శాతానికి బదులు 15 శాతం సర్‌చార్జిని వసూలుచేస్తాయి.

ఇండియా పాకిస్తాన్ ఆర్థికపరిస్థితి దృష్ట్యా ఈ తగ్గింపును చేశామని బ్రిటిష్ నౌకా సంస్థలు ప్రకటించాయి.

ఈజిప్టు మాజీ సైన్యాధిపతి గృహనిర్బంధం

"అల్ అహరమ్" పత్రిక వెల్లడి

పశ్చిమ రాజ్యాలకు పెట్రోల్ సప్లయి పునరుద్ధరణకు అరబ్ రాజ్యాల నిర్ణయం

కయిరో, సెప్టెంబరు 4—

ఈజిప్టు సైనిక దళం మాజీ అధిపతి మార్షల్ హకీం అమర్‌ను గృహనిర్బంధంలో వుంచినట్టు "అల్ అహరం" నేడు వెల్లడించింది.

పశ్చిమ ఆసియాలో శాంతిస్థాపన అవకాశాలను అల్ ఖిర్యాగ సభ నిర్ణయాలు దెబ్బ చేసినట్టు ఇజ్రాయెల్ ప్రధాని విన్న వ్యాఖ్యానించారు.

ఇజ్రాయెల్ మంత్రి వర్గ సమావేశానంతరం ఒక ప్రకటన చేసూ ఇజ్రాయెల్‌ను సర్వనాశనం చేయాలని దాని మనుగడను తుడిచిపెట్టాలని కోరేవారికి అనుకూల పరిస్థితి కల్పించరాదనే తమ పైకిని అరబ్ శిఖరాగ్రసభ మరింతగా బలపరచిందని తెలిపారు.

పశ్చిమ ఆసియా సంక్షోభం పరిష్కారానికి ప్రెసిడెంట్ టిటో ఎత్తకొన్న ఇజ్రాయెల్ విమర్శించింది.

పశ్చిమ రాజ్యాలకు పెట్రోల్ సప్లయి పునరుద్ధరణ

అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీకి వెంటనే ఎన్‌టోల్ సప్లయి పునరుద్ధరణ జరగాలని అరబ్ శిఖరాగ్ర సభ నిర్ణయించినట్టు తెలుస్తున్నది

పశ్చిమ ఆసియా యుద్ధంలో ఇజ్రాయెల్‌కు సహాయం చేశారనే ఆరోపణపై ఈ మూడు దేశాలకు పెట్రోల్ సరఫరా నిలిపివేయాలని అరబ్ దేశాలు నిర్ణయించాయి.

ఇజ్రాయెల్ దుర్మార్గమణ ప్రారంభం కావడానికి పూర్వంవున్న పరిస్థితిని పునరుద్ధరించడం జరుగుతుందని అరబ్ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ప్రధానితో నాగవిద్రోహ నాయకుల సమావేశం

అక్టోబర్ మొదటి వారంలోగా జరగాలని కేంద్రంనుంచి వర్తమానం

గౌహతి సెప్టెంబర్ 4—

సెప్టెంబర్ ఆఖరు వారంనుంచి అక్టోబర్ మొదటి వారంలోగా నాగ విద్రోహులు భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపాలని ప్రధానికి ఆకాశంలో అధికారపు పనుల ఒత్తిడి తక్కువగా వుంటుందని తమకు వర్తమానం అందినట్టు కోహిమాలోని నాగ విద్రోహ నాయకులకు సన్నిహితంగావున్న వర్గాలు తెలుపుతున్నాయి.

భారత ప్రభుత్వంనుంచి అందిన వర్తమానానికి నాగవిద్రోహ నాయకులు ఇంకా సమాధానం పంపలేదు కాని వారికి ప్రభుత్వం సూచించిన సమయం అనుకూలంగానే వున్నదని తెలుస్తున్నది.

నాగ విద్రోహ నాయకులు క్రితం నెల కేంద్ర ప్రభుత్వానికి పంపిన ఒక టెలిగ్రామ్‌లో శాంతి సంప్రతింపులు ఆగస్టులోగా జరగాలని కోరారు.

ఈ సంవత్సరం జనవరిలో ఢిల్లీలో నాగ భూమి సమస్యను సామరస్యంగా పరిష్కరించుటకై సంప్రతింపులు జరిగాయి

అస్సాం బంద్‌కు పిలుపు

షిల్లాంగ్ సెప్టెంబర్ 4—

సెప్టెంబర్ 11 వ తేదీన అస్సాంబంద్‌ను జరపాలని అస్సాంలోని రామపక్షాలు పిలుపు ఇచ్చాయి. అహార కొరత, అధికధరలు, భూమిలేనివారి సమస్యను ప్రభుత్వం పరిష్కరించలేకపోతున్నందుకు ఆక్షేపణగా ఈ బంద్‌ను జరుపుతున్నాయి.

సెప్టెంబరు 11న అస్సాం అంతటా ఉదయంనుంచి సాయంత్రంతరకు హర్తాళ్ జరుగుతుంది. నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి, పాల సరఫరా, వార్తా పత్రికలకు మాత్రం అవరోధం కల్గించబడదు, అస్సాం ఎయిడెడ్ హైస్కూళ్ళ ఉపాధ్యాయుల సంఘం కూడా అనాటి నుంచి సమ్మెను ప్రారంభిస్తుంది.

ముడి పెట్రోలు రాయాల్టిపై మధ్య వర్తిత్వం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4— ముడి పెట్రోలు రాయాల్టి సమస్యపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మధ్యవర్తిత్వాన్ని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. దాలిహో కోరారని తెలుస్తున్నది. క్రితం వారం ఈ విషయమై అస్సాం ఆర్థికమంత్రి కె. పి. త్రిపాఠి పెట్రోలియం, రసాయనికల శాఖ మంత్రి శ్రీ అశోక్ మెహతాతో సంప్రతింపులు జరిపారు.

ముడిపెట్రోలు టన్ను ఒక్కంటికి అస్సాంకు రు 7.50 నెహ్రూ తీర్పు మేరకు అనుసరించి లభిస్తున్నది. ఇప్పుడు అస్సాం ప్రభుత్వం ఉన్నకు రు. 15 ఇవ్వాలని కోరుతున్నది. పెట్రోలియం రసాయనికాల మంత్రిత్వ శాఖ టన్నుకు రు 10 రాయల్టి ఇవ్వడానికి సిద్ధపడుతున్నది గుజరాత్ ప్రభుత్వం కూడా రాయల్టి విషయమై ప్రధాని మధ్యవర్తిత్వాన్ని కోరింది

పశ్చిమ రాజ్యాల నగరాలపై అణ్వస్త్ర దాడి

యుద్ధం వస్తే జరగగలదని మార్షల్ హెచ్చరిక

మాస్కో, సెప్టెంబరు 4— పశ్చిమ రాజ్యాలలోని ఎరిపాలన, రాజకీయ కేంద్రాలపైన, నగరాలపైన రష్యా అణ్వస్త్ర రాకెట్లు గురిపెట్టి వుంచినట్టు, యుద్ధం ప్రారంభమైన ఒక్కటి కొన్ని నిమిషాలలో ఈ రాకెట్ల ప్రయోగం జరగగలదని సోవియెట్ మార్షల్ కోలియ్ క్రిలోవ్ తెలిపారు.

"ఇజ్వెస్టియా" అనుబంధ పత్రిక "నెడెల్యా"లో ఆయన వ్యాసం ప్రస్తూ సైనిక స్థావరాలతోపాటు నగరాలపైన కూడా దాడిజరపడం అవసరమైనదని అన్నారు.

యుద్ధాన్ని గురించి రష్యా వ్యూహంలో మార్పువచ్చినట్టు ఈ వ్యాసం సూచిస్తున్నది. అణ్వస్త్రాలతో నిమిత్తంలేకుండా సంప్రదాయక అయుధాలతో యుద్ధం చేయవచ్చునని ఇంతవరకు రష్యా వాదిస్తున్నది.

పశ్చిమ రాజ్యాల దుర్మార్గమణకు ఎదురుదెబ్బగా తాము అణ్వస్త్ర సహిత రాకెట్లను ప్రయోగించగలమని సోవియట్ మార్షల్ ప్రకటించవచ్చునని, తమపై ముందుగా అణ్వస్త్ర దాడి జరిగిన ఎక్కడో నే రాకెట్లను ప్రయోగించగలమని మాత్రం ఆయన పరోక్షంగా పేర్కొనలేదు

బిందు మాధవ్ పురాణిక కాలధర్మం

హిందూ మహాసభ నాయకుడు

నాగపూర్, సెప్టెంబరు 4— హిందూ మహాసభ నాయకుడు బిందు మాధవ్ పురాణిక్ ఇక్కడికి 40 మైళ్ళ దూరంలోగల ఇంబోలోర్ తహసీల్‌కు చెందిన తమ స్వగ్రామం వాచుమిలో ప్రమాదవశాత్తు మరణించినట్టు తెలుస్తున్నది. శ్రీ పురాణిక్ వయస్సు 67 సంవత్సరాలు.

విన్న ఉదయం ఊరంగోట్టడానికి ఆయన బావిలో దూకినప్పుడు ఈ ప్రమాదం సంభవించింది.

"హిందీని అభివృద్ధి చెందని భాషగా వర్ణించడం సరికాదు"

మధులిమాయే వివరణ

అహ్మదాబాద్, సెప్టెంబర్ 4— "హిందీ" అభివృద్ధి చెందని భాషా అనే ప్రశ్నకు సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే "ఎంత మాత్రం కాదు" అని విన్న ఇక్కడ సమాధానం చెప్పారు.

హిందీ శబ్ద భాండారంలో ఎనిమిదినుంచి తొమ్మిది లక్షల మాటలు ఉన్నాయని, ఇంగ్లీషు భాషకు మూడున్నర లక్షల శబ్దాలే ఉన్నాయని అయన అన్నారు.

ప్రపంచానికి ఇంగ్లీషు ఒక గవాక్షం లాంటిదనే వాదనకు సమాధానంగా ఇంగ్లాండు అమెరికాలకు సంబంధించి ఇది విశేషమని కాని రష్యా, చైనా జపానులాంటి ఇంగ్లీషు భాష మాట్లాడని దేశాలకు సంబంధించి అది ఒక కుడ్యంలాగ తయారైందని శ్రీ లిమాయే అన్నారు.

మహారాష్ట్రలో ప్రింటింగ్ ప్రెస్సులకు కొత్త సౌకర్యం

పూనా, సెప్టెంబరు 4— మహారాష్ట్రలోని భారీ, చిన్నరకం ప్రింటింగ్ ప్రెసులు వాడే విద్యుచ్ఛక్తికి యూనిటుకు ఒక పైసా చొప్పున మాత్రమే సుంకాన్ని వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ విన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ నిర్ణయాన్ని కడచిన మే నెల నుంచి అమలుచేయగలమని ఆయన ప్రకటించారు. ఈ తర్జ ఫలితంగా ప్రభుత్వం పాలకు మూడు లక్షల ఆదాయాన్ని కోల్పోగలదని ఆయన చెప్పారు.

పొరాష్ట్ర ప్రాంతంలో అమ్మకం కాకుండా వున్న 30 లక్షల విలువగల భారీ నిల్వలను రాసున్న ఆరు వారాలలో పరుదల చేయడానికి 30 శాతం చొప్పున స్పెషల్ రిబేట్ ఇవ్వాలని నిర్ణయించినట్టు రాజకోట వార్త.

రాష్ట్ర ప్రభుత్వానికి టీచర్ల హెచ్చరిక

టీచర్లను రిట్రెంచ్‌చేస్తే, ప్రత్యక్షచర్యకు దిగవలసివస్తుందని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 4—

పరిపాలనా వ్యయంలో పది శాతం కోత విధించే కార్యక్రమం కింద టీచర్ల రిట్రెంచ్‌మెంటును ప్రభుత్వం అమలు చేసిన పక్షంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వంకింద, పంచాయతీరాజ్ సంస్థలలోను, ప్రయివేట్ యాజమాన్యాల ఆధ్వర్యాన నడపబడుతున్న స్కూల్స్‌లోని సుమారు రెండు లక్షల మంది టీచర్లు ప్రత్యక్ష చర్యకు దిగగలరని నే డిక్కడ ప్రకటించారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని టీచర్లకు ప్రాతినిధ్యం వహించే నాలుగు సంఘాలకుచెందిన అధ్యక్షులు కార్యదర్శులు ఈ విషయాన్ని నేడు పత్రికా గోష్ఠిలో సంయుక్తంగా ప్రకటించారు.

ఏక పక్ష్యంగా వేతన నిర్ణాయక సంఘం సిఫారసు చేసిన జీవం స్కేల్స్‌కు అగౌరవంగా సవరించాలని టీచర్ల హక్కులను పట్టుబట్టగా పరిరక్షించాలని, టీచర్ల సర్వీసుకు భద్రత కల్పించాలన్నది తమ కోర్కెలుగా వారు వివరించారు.

రిట్రెంచ్‌మెంట్ ప్రతిపాదనకు అమలు చేస్తే, సుమారు 15 వేల మంది టీచర్లు నిరుద్యోగులు కాగలరని వారు తెలియజేశారు.

ఒక ఉపాధ్యాయుడు వున్న స్కూల్స్‌లో రిట్రెంచ్‌మెంట్ అమలు చేయడం జరగదని ముఖ్యమంత్రి ఇటీవల టీచర్ల ప్రతినిధులను సమావేశపరిచినట్టు తెలుస్తున్నది

ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆరుగురుగా ఉపాధ్యాయులు ఇటీవల ముఖ్యమంత్రిని కలవనున్నారు. స్కూల్‌లో టీచర్ల సంఖ్య నిర్ణయించడానికి జిల్లాలోని విద్యార్థుల సంఖ్యను తీసుకొనాలా, లేదా సరాసరి హాజరును తీసుకొనాలా, అన్న విషయమై ఈ సూచనలు చేశారు.

ఈ తర్జనలో విద్యామంత్రి, విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖ డైరెక్టర్లు కూడా పాల్గొన్నారు.

రిట్రెంచ్‌మెంటుకు ప్రత్యామ్నాయంగా ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు 55 సంవత్సరాలకు తగ్గించాలని ముఖ్యమంత్రి సూచించారు.

దొంగసారాతో పోటీచేసే మద్యం

తయారుచేయడానికి మహారాష్ట్ర సంకల్పం

పూనా, సెప్టెంబరు 4— దొంగసారాతో పోటీలో విజయవంతంగా నిలబడగల కొత్త రకం లిక్కర్‌ను ఉత్పత్తిచేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ విన్న ఇక్కడ మంత్రివర్గ సమావేశం అనంతరం విలేకరులకు చెప్పారు.

తాను పదవీ స్వీకారం చేసిన కొలదీ రోజుల్లో రాష్ట్రంలో మద్యవిక్రయాన్ని పరిశీలిస్తూ ప్రకటన చేశానని, కాని వర్కింగ్ కమిటీ సూచనపై దాని అమలు ఇప్పటివరకు వాయిదాపడిందని శ్రీ నాయక్ పేర్కొన్నారు.

హాంకాంగ్‌లో బాంబు పేలుడు సంఘటనలు

అగ్నిమాపక దళం అధికారి మృతి

హాంకాంగ్, సెప్టెంబరు 4— అగ్నిమాపక కేంద్రంపై నిన్న రాత్రి కమ్యూనిస్టు దౌర్జన్యవాదులు బాంబువేసి ధ్వంసంచేశారు.

ఈ సంఘటనలో అగ్నిమాపక దళం అధికారి మరణించారు. మొత్తం పదిమంది గాయపడ్డారు.

ఇంతకుపూర్వం కమ్యూనిస్టు దౌర్జన్యవాదులు పోలీసు ఇన్‌స్పెక్టర్‌ను కత్తితో పొడిచి తీవ్రంగా గాయపరచారు.

చైనీయులు నివసించే ప్రాంతంలో మరొక రెండు ప్రేలుడు సంఘటనలు జరిగినవి.

చైనా భూభాగం నుంచి విపరీత బాంబులు గురైన ముగ్గురు బ్రిటిష్ గూర్ఖా సైనికులు గాయపడ్డారు గూర్ఖా సైనికులు చైనా - హాంకాంగ్ సరిహద్దులో గస్తీ తిరుగుతున్నారు.

హాంకాంగ్‌లో నిన్న పోలీసులు 56 మందిని అరెస్టు చేశారు.

కమ్యూనిస్టు దౌర్జన్య వాదులు హాంకాంగ్‌లో పలు ప్రాంతాలలో వుండిన అరడజను బాంబులను ప్రేలక పూర్వమే పోలీసులు తొలగించారు.

మత సామరస్య పరిరక్షణకు జమ్మూ విద్యార్థుల కృషి

కేంద్ర హోంమంత్రి చవాన్ ప్రశంసలు

జమ్మూ, సెప్టెంబరు 4— ఇటీవల జమ్మూలో జరిగిన అల్లర్లలో పాల్గొనకుండా మత సామరస్యాన్ని కాపాడడానికి కృషిచేసి సంతకు జమ్మూ విద్యార్థులను కేంద్ర హోంమంత్రి ప్రశంసించారు.

జమ్మూలో కొద్దిసేపు జరిగిన శ్రీ. చవాన్‌కు జమ్మూ కాశ్మీర్ విద్యార్థి కాంగ్రెసు తరఫున సమర్పించిన మెమొరాండం జమ్మూ విద్యార్థుల కోర్కెలను వస్తావించడంతో పాటు రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించాలని కోరింది.

జమ్మూ విద్యార్థులకు శ్రీ చవాన్ రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు ద్వారా తన ప్రశంసలను అందజేశారు.

మత సామరస్యాన్ని, శాంతిభద్రతలను పరిరక్షించడంలో జమ్మూ విద్యార్థులు నిర్వహించిన పాత్ర తనను ముగ్ధుణ్ణి చేసినట్టు కేంద్ర హోంమంత్రి చెప్పారు. జమ్మూ విద్యార్థులకు తన అభినందనలను అందజేయవలసిందిగా అయన విద్యార్థి కాంగ్రెసును కోరారు.

విద్యార్థుల కోర్కెలను సానుభూతితో పరిశీలించడం జరుగుతుందని వారు నిర్మొహమాటంగా కార్యకలాపాలకు తమ శక్తి యుక్తులు వినియోగించాలని అయనఅన్నారు.

ఎన్. సి. సి. కేడెట్లచే రాష్ట్రపతికి సైనిక వందనం సమర్పణ

-హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో

హైదరాబాద్, సెప్టెంబరు 4—

పబ్లిక్ స్కూల్ పెరేడ్ గ్రౌండులో నేటి ఉదయం ఎన్. సి. సి. కేడెట్లు సమర్పించిన సైనిక వందనాన్ని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ స్వీకరించారు

యుద్ధం ఏ విధంగా జరిగేదీ ఎన్.సి.సి. కేడెట్లు స్వయంగా తుపాకులతో యుద్ధం చేసి రాష్ట్రపతికి చూపారు ఎన్.సి.సి. కేడెట్లు యుద్ధాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు.

1965లో పాకిస్తాన్‌తో పోరాడడానికి వినియోగించిన సాయుధ శకటాలు ప్రస్తుతం ఇక్కడ ఎన్.సి.సి. కేడెట్లకు శిక్షణ నిమిత్తం వినియోగిస్తున్నారు. ఆ వాహనాలు వరసగా వయ్యారంగా తుపాకులతో రాష్ట్రపతికి సైనిక వందనం సమర్పించాయి.

జంటనగరాలలోని ఎన్.సి.సి. సైనిక దళం, నౌకాదళం సైనికానికి దళాల నిధిగాలకు చెందిన కేడెట్లు ఈ పెరేడ్‌లో పాల్గొన్నారు

ఒక యంత్రం మాదిరిగా క్రమం ప్రకారం ఎన్. సి. సి. కేడెట్లు చేసిన కవాతు ప్రదర్శనలు రాష్ట్రపతిని ముగ్ధుణ్ణిగావించాయి.

ఎన్. సి. సి. సైనికానికి దళానికి చెందిన విద్యార్థులు తాము తయారుచేసిన విమానాలను ఎగర వేశారు.

తొలుత రాష్ట్రపతికి ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ డి. ఎన్. కల్లా స్వాగతం చెప్పారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం తాణుపిళ్ళై, కొత్త నిజాం, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రభృతులుకూడా హాజరయ్యారు.

హిందూ మహాసముద్రంపై వార్తా ఉపగ్రహం

1968 సెప్టెంబర్‌లో ప్రయోగించవచ్చునట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4— బ్రిటన్ నుంచి జపాన్ వరకు ప్రాంతాలను కలిపే వార్తా ఉపగ్రహాన్ని 1968 సెప్టెంబరులో హిందూమహా సముద్రంపై ప్రయోగించనున్నారు.

ఈ విషయాన్ని కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి శ్రీరామ్ సుభగ్ సింగ్ మొన్న ఇక్కడ రాజసభ ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ప్రారంభోత్సవంచేస్తూ తెలియజేశారు.

ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడానికి పూనా సమీపాన అర్వీవద్ద గ్రౌండు స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించినప్పుడు ప్రపంచవ్యాప్తమైన టెలికమ్యూనికేషన్ వ్యవస్థ నెలకొనగలదు. అట్లాంటిక్, పసిఫిక్ ఉపగ్రహాలు ఇది వరకే ప్రతిష్ఠితమైనాయి.

(1 వ పేజీ తరువాయి)

వర్షం పడినట్టు రికార్డు చేయబడింది. ఇంకా భారీవర్షం కురుస్తునే ఉన్నది.

ఒరిస్సాలో వరదలు

కటక్, సెప్టెంబర్ 4— ఒరిస్సా ఉత్తర ప్రాంతంలో గత రెండు రోజులుగా జరిగిన భారీ వర్షాలవల్ల దాదాపు బాలాసోర్ జిల్లాలో మూడు వంతుల ప్రదేశం మయూర్ భంజ్ జిల్లాకు చెందిన భారీపాడా ప్రాంతంలో విశాల భూభాగాలు జలమయమైనట్టు తెలుస్తున్నది.

నేటి ఉదయం భువనేశ్వర్‌లో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్ సింగ్ దేవ్ పత్రికలవారితో మాట్లాడుతూ బాలాసోర్ మయూర్ భంజ్ జిల్లాలకు ఈ వరదలవల్ల కలిగిననష్టం ఇంతకుముందెన్నడూ కలగలేదని చెప్పారు.

అత్యవసర పద్ధతిలో వరదకు గురిఅయిన ప్రాంతాలవారికి సహాయ కార్యక్రమం అందజేయబడుతున్నట్టు ఆయన అన్నారు. వరదలు ఉధృతంగా వున్నదున దీనివాళ్ళు విరుపయోగించుకోలేకపోయారు. అందు వల్ల వరదలలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి పవర్ బోట్ ప్రయత్నాలు పెట్టడం జరిగింది అయ అన్నారు

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ మోహన్ ప్రధాన్ వరద ప్రాంతాలను పరిశీలించడానికి నేడు మధ్యలో భువనేశ్వర్ నుంచి బయలుదేరి వచ్చి ఉంది. అయన పెంట సెంట్రల్ డివిజన్‌కు చెందిన డివిజనల్ రెవిన్యూ కమిషనర్‌కూడా వుంటారని తెలిసినది.

బాలాసోర్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ పి. టి. బి విలేకరితో భోపాల్‌లో మాట్లాడుతూ బుధవారాలాంగ్, సువర్ణరేఖనదులు విపత్ప్రమాద స్థాయిని దాటిన మీమట నేడు ఇంకా విజృంభించినట్టు చెప్పారు ఈ జిల్లాలో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా నాగుకున్నట్టు అయన తెలియజేశారు.

బాలాసోర్ జిల్లాలో వరంటీ, భద్రక నదులుకూడా ప్రమాద స్థాయిని దాటినట్టు తెలుస్తున్నది.

గొట్టెలచే "ఘెరావ్"

భావనగర్ జిల్లాలో సంఘటన

రాజ్‌కోట్ సెప్టెంబరు 4— భావనగర్ జిల్లాకు చెందిన షీహోర్ పట్టణ పంచాయతీ కిందటలో ఉన్న పంచాయతీ బంగళాను భూములలో గొర్రెలు, మేకలు తిరగకూడదు చేసిన నిర్ణయాన్ని మార్చివేయడానికి కొన్ని వందల సంఖ్యలో గొర్రెలు, మేకలు "ఘెరావ్" చేసినట్టు ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

గొర్రెల కాపరులు భూములలో చాలా కాలంగా గొట్టెలను మేపుతుంటున్నట్టు తెలుస్తున్నది. కాని ఇటీవల షీహోర్ నగర పంచాయతీ ఈ పద్ధతిని నిషేధించింది గొట్టెల కాపరులు పంచాయతీ కర్యాలయానికి తమ నిరసనను తెల్పడానికి కొత్త పద్ధతిని అవలంబించారు.

వారు తమ గొట్టెలను, మేకలను షీహోర్ నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలోకి తోలుకొని పోయారు. భావనగర్ ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ కాసు భాకరీ, శ్రీ వజ్రానా అధ్యక్షతలో ఈ "ఘెరావ్" జరుపబడింది.

పాపం ఆ గొట్టెలు పంచాయతీ కార్యాలయంలో దీనంగా రోదించడం మొదలు పెట్టాయి పట్టణ ప్రజలకు ఇది ఒక తమాషా కల్పించినందున పంచాయతీ కార్యాలయానికి వారు పెద్ద సంఖ్యలో

బందరు మునిసిపాలిటీ ఆర్థిక వ్యవహారాలు

నిర్వర్తించవలసిన బాధ్యతలకు తగినంతగా ఆదాయం లేని స్థితి

1966-67 సంవత్సరపు నివేదిక వివరాలు

మచిలీపట్నం, సెప్టెంబర్ 4—

మచిలీపట్నం పురపాలక సంఘం 1966-67 సంవత్సరపు పరిపాలనా వ్యవహారాల నివేదికను ఇటీవల జరిగిన మునిసిపాలిటీ సమావేశం ఆమోదించింది.

స్పెషల్ ఆఫీసరు, సెక్రటరీ అయిన శ్రీ బి. సుబ్బరాజు సమావేశానికి అధ్యక్షత వహించారు.

పౌరులకు సంతృప్తికరమయిన విధంగా సౌకర్యాలను కల్పించామని చెప్పుకోవడానికి ఇంకా చాలాకాలం పట్టుతుందని నివేదిక పేర్కొన్నది. మునిసిపాలిటీ మీద పడిన భారం, బాధ్యతలు అధికంగా అదాయం మాత్రం అలాగే వుండుతున్నదని, అదాయం తగ్గిన సందర్భాలు కూడా వున్నాయని నివేదిక వివరించినది.

1965-66 సంవత్సరపు నివేదికలో పేర్కొన్న రీతిగా జనరల్ ఫండులో నిగణనియమయిన భాగాన్ని అధ్యయనాలు ఇచ్చే కాత్కాలిక సహాయం క్రింద అర్పుపెటడం జరుగుతున్నదని. కేంద్ర ప్రభుత్వం రెట్టతో కరవుభత్యం ఇవ్వడానికి 1.68 లక్షల రూపాయలను అర్పుపెట్టవలసి వచ్చింది. ఇంత పెద్ద మొత్తంలో వ్యయాన్ని భరించవలసి వుండగా ఎదుత్వం నుంచి ఇంతవరకు ఎటి సహాయము పరిహారము అందలేదని నివేదిక పేర్కొనింది. ఈ పరిహారం చెల్లింపు క్రమిత్తం ప్రభుత్వానికి ఎతిహాదనలు చేయడం జరిగినవని, ఈ పరిహారాన్ని కనుక ప్రభుత్వం మంజూరు చేసి ఆ మొత్తాన్ని పౌరులకు సౌకర్యాలు కల్పించడానికి అందులోను ప్రత్యేకంగా రోడ్లను అభివృద్ధిచేయడానికి వినియోగిస్తామని నివేదిక పేర్కొన్నది.

కెన్నెడీ రోడ్డులో నాలుగు మైళ్ళను రోడ్డు, భవనాల శాఖకు అప్పగించడానికి గాను ప్రభుత్వానికి మునిసిపాలిటీ కృతజ్ఞతలు తెలిపింది

ఆర్థిక పరిస్థితి

అప్పు ఎద్దులక్రింద ఓపెనింగ్ బ్యాలన్సు రు. 4 69 002.17 అదాయం రు. 19 73 102.74. వ్యయం రు. 20,38,793. 98 అప్పులకు ఎద్దులక్రింద రు. 7.60 148 38 కాపిటల్ ఎద్దు క్రింద 6 62 967 16 సంవత్సరాంతంలో అప్పు ఎద్దుల క్రింద క్లోజింగ్ బ్యాలన్స్ రు. 5 95 492 10, రావలసిన బకాయిలు 1965-66 సంవత్సరాలలో 98.5 శాతం. మొత్తాలు వసూలుకాగా ఈ సంవత్సరాంతంలో బకాయిలు మొత్తం రు 1,18,541 95.

నీటి సరఫరా

మచిలీపట్నంలో రక్షిత నీటి సరఫరా పథకాన్ని మొట్టమొదట 1919లో ప్రవేశపెట్టారు. ఈ పథకాన్ని విస్తరించ వలసిన అవసరం వున్నది.

నాలుగు దశలలో 111 లక్షల రూపాయల వ్యయంతో అమలు చేయడానికి కొన్ని కార్యక్రమాలను చీఫ్ ఇంజినీర్‌కు పంపించడం జరిగినది. ఇప్పటికే ఇరవై లక్షల రూపాయల వ్యయంతో అమలు చేయడానికి అనుమతి లభించవలసివుంది. మొన్న ఇక్కడ జరిగిన పట్టణ కిళ్ళీకొట్టువారి సంఘం వార్షిక సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు

ఈ అంశం గురించి సంఘం తరపున కార్యదర్శి కార్యక్రమంత్రికి విజ్ఞప్తి పత్రాన్ని పంపించవలసిన కూడా నిర్ణయించారు.

సంఘం నూతన కార్యవర్గానికి తీర్మానించిందివారిని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ పక్కా రామిరెడ్డి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. బలపతిరావు, కోశాధికారి: శ్రీ పూర్ణ చంద్రరావు. సహకార్యదర్శి: శ్రీ వరహారెడ్డి. ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. రహమాన్.

కిరోసిన్ డీలర్లు

గుంటూరు కిరోసిన్ రిటైల్ డీలర్లు సాధిక అగ్రహారంలో ఇటీవల సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు: శ్రీ గాలి దేవసహాయం, కార్యదర్శి: శ్రీ షామ్ రంజిత్ సింగ్, కోశాధికారి: శ్రీ కొరివి వెంకట సుబ్బారావు. సభ్యులు: శ్రీయుతులు పి. హెచ్. సుబ్బారావు, కోమరా లింగయ్య, ఎత్కూరి మాణిక్యాలరావు, ఎ. కృష్ణమూర్తి, కె. సాంబశివరావు పి. సత్యనారాయణ

ప్రస్తుతం కిరోసిన్ వ్యాపారంలో వున్న క్లిష్ట పరిస్థితిని ప్రభుత్వం సమీక్షించి ధరల విషయంలో పునఃపరిశీలన చేయవలసినదిగా మనవిచేస్తూ తీర్మానించారు

నాటికలు, పాటల పోటీలు

గుంటూరు సెప్టెంబరు 4—కీర్తిశేషులు శ్రీ మాధవపెద్ది ఉర్జాసాదరావు జ్ఞాపకార్థం వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 26, 27, 28వ తేదీలలో జరుపనున్నారు. ఆ సందర్భంగా రాష్ట్రస్థాయిలో నాటికలు, ఎకపాత్రాభినయం సినిమా, జానపద, భక్తి పాటల పోటీలను నిర్వహించడానికి నిర్ణయించి మొన్న శ్రీ గురజాల కృష్ణమూర్తి అధ్యక్షతన ఈ క్రింది ఆహ్వాన సంఘం సభ్యులను ఎన్నుకొన్నారు:

గౌరవ అధ్యక్షులు: శ్రీ మాధవ పెద్ది హనుమంతరావు, అధ్యక్షులు: శ్రీ పదిమావి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు: శ్రీ బందా కోటేశ్వరరావు, కోశాధికారి: శ్రీ గురజాల కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి: శ్రీ పతి కృష్ణారావు కార్యదర్శి: శ్రీ తంగిరాల ఘంటాకృష్ణ, కరస్పాండెంట్లు శ్రీ చుంచు కంటి, శ్రీ జి. రామమోహనరావు

ఆహ్వాన సంఘం కార్యదర్శి మాట్లాడుతూ తాము నిర్వహించబోయే నాటికల పోటీలకు స్థానిక సమితులకు, నటులకు ప్రవేశం లేకుండా చేసి, వారందరి సహాయ సహకారాలను పొందగలమన్నారు.

ఏకపాత్రాభినయానికి "మయసభ"ను నిర్ణయించారు ప్రవేశ రుసుంను ఎంపడానికి వచ్చే ఆదివారం 20వ తేదీగా నిర్ణయించారు

స్వాతంత్ర్య సమర యోధులు

గుంటూరు, సెప్టెంబరు 4— గుంటూరు జిల్లా స్వాతంత్ర్య సమర యోధుల సమావేశం శ్రీ కనెగంటి హనుమంతరాయుడు అధ్యక్షతన 12వ తేదీ పాయకాపురం నాలుగు గంటలకు జరుగనున్నది. సభలో జరుగుతుందని కలెక్టరు శ్రీ హెచ్. సుబ్బారావు తెలియజేశారు.

లంకల్లోవ ఖూనీ కేసులో ముద్దాయిలు పట్టుబడ్డారు

రాజమండ్రి, సెప్టెంబరు 4— మిరియాలరామయ్య, మిరియాల పోతయ్యపై ప్రతిపాయి పోలీసువారు పోస్టులపల్లి సన్యాసి మరియు వారిని అరెస్టు చేసి రాజమహేంద్రవరం అడిషనల్ జిల్లా సెషన్సు జడ్జి శ్రీ బి. ఎస్. గుప్తా విచారించి ముద్దాయిలను పట్టుకోవలసిందిగా ఉత్తర్వులు జారీచేశారు.

'టిచర్స్ డే' ఉత్సవం

విజయవాడ, సెప్టెంబరు 4— స్థానిక పెజెంటీ అంగ్లో ఆర్. సి. ఎం స్కూలు ఆవరణలో ఇక్కడి ఎలిమెంటరీ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యాన శ్రీ కందుకూరి రామభద్రరావు అధ్యక్షతన అయిదవ తేదీ సాయంత్రం అయిదుగంటలకు "టిచర్స్ డే" ఉత్సవం జరుగుతుంది. పెక్కుమంది ప్రముఖులు పాల్గొనేస్తారు. మాజీ రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ లాల్‌బహదూర్ విగ్రహం

భీమవరం కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, సెప్టెంబరు 4— స్థానిక డి. ఎన్. ఆర్. కళాశాల ప్రాంగణంలో ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రామపులు, శ్రీ రత్నశిల్పి వడయారు పలువురు మాజీ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీ రత్నశిల్పి వడయారు చాతుర్యాన్ని మంత్రి ప్రశంసిస్తూ రు 116 రూ బహూకరించారు.

శ్రీ రామకృష్ణ సభా భవనంలో డాక్టరు డి. అర్కారావుయాజి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో అధ్యాపక బృందం, సీనియర్ అధ్యాపకులు, పిజికల్ డైరెక్టర్లు, నాన్-టీచింగ్ స్టాఫ్, రాష్ట్ర నలుమూలల కళాశాలల విద్యార్థులు పెద్దగా స్వాగత, వినతి పత్రాలను సమర్పించారు

సంస్కృత ప్రచారక సమితి

మంత్రి శ్రీ టి. వి. రామపులు జిల్లా విద్యాధికారి శ్రీ ఎన్. వీరయ్యచౌదరితో కలసి స్థానిక సంస్కృత ప్రచారక సమితికి వెళ్లారు. సమితి కార్యదర్శి శ్రీ వాలూరి రామమూర్తి అధ్యక్షులు డాక్టరు ఎం.ఎస్. కొత్త వారిని ఆహ్వానించారు డాక్టరు కొత్త అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి ప్రసంగిస్తూ, సమితి కార్యనిర్వాహకవర్గంవారు సంస్కృతాన్ని ప్రోత్సహించడం చాలా ముదావహమని, సమితివారు నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాల, ఓరియంటల్ కాలేజీలకు చేయగలిగిన సహాయం చేయడానికి అభ్యంతరం లేదని చెప్పారు

గీతా విజ్ఞాన మందిరం వార్షికోత్సవం

భీమవరం, సెప్టెంబరు 4— స్థానిక గీతా విజ్ఞాన మందిరంలో ద్వితీయ వార్షికోత్సవం ఇటీవల వర్తక సంఘం భవనంలో స్వామి చిరంతనానంద అధ్యక్షతన జరిగిన ది. సుమారు అయిదు వందల మంది భక్తులు పాల్గొన్నారు. ప్రాతః కాలాన నగర సంకీర్తనం. గీతా పారాయణ నిర్వహించారు. మధ్యాహ్నం జరిగిన సభలో స్వామి శ్రద్ధానంద, స్వామి మార్గానంద శ్రీబాడిపల్లి జగన్నాథ స్వామి ఉపన్యసించారు. శ్రీ జి. వెంకటేశ్వరరావు వందన సమర్పణం కావించారు

సింధికేట్ బ్యాంకి నాలు 35 వేల రూపాయల విలువగల జీప్ అంబులెన్సును భారత సైనిక దళాలకు బహూకరించినట్టు సంగు కూడు వారు.

గుంటూరుజిల్లా కన్సూమర్స్ సొసైటీ గోడౌన్‌లో చోరీ

- సైకిల్ టైర్లు, ట్యూబ్‌లు గల్లంతు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గుంటూరు, సెప్టెంబరు 4 —

వేసిన తాళాలు వేసినట్టే వుండగా, లోపలి సరకు అంతా మాయమై పోయిన ఉదంతం మొన్న గుంటూరుజిల్లా కోపరేటివ్ కన్సూమర్స్ సొసైటీ గోడౌన్‌లో జరిగింది.

రెండురోజుల్నుకిందట సిలిప్ కంపెనీ నుంచి గుంటూరుజిల్లా కోపరేటివ్ కన్సూమర్స్ సొసైటీవారు అరు వందల సైకిల్ టైర్లు నలుగువందల ట్యూబులు తెప్పించి గోడౌన్‌లో వుంచి తాళాలు వేశారట. మొన్న తాళాలుతీసి చూపేటప్పటికి సరకు మొత్తం కనుపించలేదు

వాటితోపాటు మరికొన్ని సరకులు కూడా పోయాయి

పోయిన సరకు విలువ మొత్తం ఆరువేల రూపాయలకు పైగా వుంటుందట

మొన్న అర్ధరాత్రివేళ ఎవరో లారీలో వచ్చి మారుతాళంచెవితో తాళంతీసి సరకు యావత్తు లారీలో తీసుకొనిపోయినట్టు చెబుతున్నారు.

పోలీసు రిపోర్టు చేయగా దర్యాప్తు జరుపుతున్నారని, అక్కడ పనిచేస్తున్న కూలి నాళ్ళను కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తున్నది.

గనులలో ప్రమాదాల నివారణకు చర్యలు

మెరుగుపడినట్టు డైరెక్టరు జనరల్ వెల్లడి

నెల్లూరు మైకా గనుల భద్రతా వారోత్సవాలు విజయవంతంగా సమాప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గూడూరు, సెప్టెంబరు 4—

గనులలో ప్రమాదాల నివారణ చర్యలు చాలా మెరుగుపడినాయని. ముఖ్యంగా హానికరమైన ప్రమాదాల విషయంలో 45 శాతం తగ్గిపోయాయని మొన్న మైన్స్ సేఫ్టీ డైరెక్టరు జనరల్ శ్రీ జి. ఎస్. జబ్బి వెల్లడించారు.

నెల్లూరు మైకా గనుల భద్రతా వారకమిటీవారి యాజమాన్యాన ఎంతమ భద్రతా వార మహోత్సవ కార్యక్రమం దివరి రోజున ఇక్కడికి 15 మైళ్ళ దూరాన కల 'మునాకీ సుందరం' మైకాగని ప్రాంగణంలో ప్రముఖ మైకా గని యజమాని శ్రీ పొన లూరు కోటారెడ్డి అధ్యక్షతన వైభవోపేతంగా జరిగిన సభలో ప్రధాన అతిథి శ్రీ బి. ఎస్. జబ్బి ముఖ్యాతిథులుగా చాలా కాలంగా పుట్టాయిలకాని వాటిని అమలుజరిపితే అపాయాలు జరగకపోవచ్చునని, కాని అన్ని చట్టాలను అమలుపరుస్తున్నారని చెప్పడం దుస్సాహసమే అవుతుందని. ఈ భద్రతా వారోత్సవాల ప్రేరణతో ఎంతో పని జరిగిందని, కార్మికులు మరణించే ప్రమాదాలు కూడా చాలా మట్టుకు తగ్గాయని, భద్రతా వారంలో జరిగే ఎన్నో కార్మికుల చైతన్యం అభివృద్ధి చెందుతుందని వక్కాణించారు.

చైతన్యవంతులైన కార్మికసర్వేక్షణ యజమానుల సయోధ్యతగని భద్రతను కాపాడడమేకాక, ఉత్పత్తి పెంపుదలకు కూడా తోడుపడుతుందని. అందువల్ల భద్రత వలన ఉత్పత్తి కుంటుపడుతుందని అనుకోవడం పొరపాటని ఆయన అభిప్రాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ మైకా గని ఏజెంట్స్, మేనేజర్ల సంఘ అధ్యక్షులు శ్రీ కె. ఎం. ప్రసాదరావు స్వాగతం పలికారు.

నెల్లూరు మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎస్. కె. బనాక్ గూడూరు ప్రాంతంలోని 52 గనులలో భద్రతలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ తరగతులవారిగా బహుమతులను పదవ వగా, సెంట్రలిజేషన్ మైన్స్ సేఫ్టీ డైరెక్టరు శ్రీ ఐ. జె. బిడ్వార్ రు 15 వేలు బహూకరించారు

అట్లూరుకాప్‌కో ప్రతినిధి శ్రీ కె.ఎస్.ఎల్. రావు, దక్షిణభారత మైకాగని యజమానుల సంఘం కార్యదర్శి శ్రీ మారంరెడ్డి రమణారెడ్డి సభలో ఉపన్యసించారు.

ఉపగనుల శాఖ డైరెక్టరు శ్రీ బి. ఎం. భట్ భద్రతా వారోత్సవం ప్రత్యేక పంచికను ఆవిష్కరించారు. డెరక్టరు జనరల్ శ్రీ జి. ఎస్. జబ్బీ భద్రత ప్రదర్శన శాలలకు ప్రారంభోత్సవం చేశారు.

సరంగులు ప్రాంతం కాయింట్ డైరెక్టరు శ్రీ ఎం. డి. శ్రీవాస్తవ వందన సమర్పణం చేశారు.

గోదావరి పుష్కరం యాత్రికులు

టీకాలు వేయించుకోవాలని ఆరోగ్య శాఖాధికారి ప్రకటన

రాజమండ్రి, సెప్టెంబరు 4— చిత్తూరు జిలా మెడికల్ హెల్త్ ఆఫీసర్ శ్రీ ఎస్. మీరాద్ ఈ కింది ప్రకటన చేస్తున్నారు: "గోదావరి నదీతీరం వెంబడి వున్న యాత్రాస్థలాలు రాజమండ్రి. కొవ్వూరు వంటి ప్రదేశాలలో గోదావరి పుష్కరాలు ఏడుమంది 30వ తేదీవరకు జరుగుతాయి.

"పుష్కరాలకు వచ్చే యాత్రికులు అందరు కలరావంటి అంటువ్యాధులు తగలకుండా వారివారి ప్రదేశాలలో ఒక వారం, రోజులు ముందుగా టీకాలు వేయించుకోవాలని టీకాలు వేయించుకొన్నట్లు తీసుకొన్న సర్టిఫికెట్లను దగ్గర వుంచుకోవాలని కోరుతున్నాము

ఖమ్మం జిల్లా జన సంఘం

నూతన సమితి ఎన్నిక

ఖమ్మం, ఆగస్టు 4— జిల్లాలోని వివిధ మండలాల భారతీయజనసంఘం కార్యకర్తలు ఇటీవల ఇక్కడి జిల్లా కార్యాలయంలో సమావేశమై నూతన సమితిని ఎన్నుకొన్నారు ఎన్నికలను పరిశీలకుడు కార్యదర్శి శ్రీ ఎల్.ఎన్. రాజు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ జనసంఘం సంఘటనా కార్యదర్శి శ్రీ గోపాలరావు జాకూర్ ఖమ్మంపట్టణంలో ప్రాంత మహాసభల కార్యక్రమాల నిర్వహణకై నూతన లిస్టును.

అధ్యక్షులు: శ్రీ కొమనముద్రం కృష్ణమాచార్య ఉపాధ్యక్షులు: శ్రీ జి. ఎం. తిలక్. శ్రీ బాబూలాల్ అగర్వాల్. సంఘటనా కార్యదర్శి: శ్రీ గంధ్ర సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి: శ్రీ దారవుసేని కోటేశ్వరరావు. సహాయకార్యదర్శులు శ్రీ మలాడి కృష్ణ శ్రీ కొప్పరపు చివటాలకోటయ్య, కోశాధికారి: శ్రీ వి. దుర్గాప్రసాద్, పార్లమెంటరీ ప్రతినిధి: శ్రీమాదిరాజు నరసింహారావు మరి 21 మంది సభ్యులు.

'ప్రజాస్వామ్యం విలుప్తం కాదు'

నంద్యాల రోటరీ క్లబ్బులో శ్రీ పి. వెంకటసుబ్బయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, సెప్టెంబరు 4— భారత దేశంలో ఏ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ప్రజాస్వామ్యం విలువైనది కాబోదని మన దేశంలో అనేక అటువంటి అవకాశాలు లేవని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పెరిదేవరపల్లి వెంకట సుబ్బయ్య స్థానిక రోటరీ క్లబ్బు సమావేశంలో వక్కాణించారు.

గత ఇరవై సంవత్సరాలుగా దేశంలో అభివృద్ధి కార్యక్రమాలను కొన్ని కొత్త రూపాలను వ్యవస్థీకరిస్తున్నప్పటికి కనీసం 80 శాతం పనులు కూడా పూర్తయినట్టు అవడం లేదని. దీని కంటికి బాధ్యత వహించడం ఇదమిద్దంగా తేల్చడం కాదు ఎన్నికల కమిషన్ అధ్యక్షులుగా వున్నప్పటికి సాధ్యం కావడంలేదని ఆయన తెల్పారు.

రోటరీ క్లబ్బు అధ్యక్షులు శ్రీ ఎ. నాగభూషణంశెట్టి వెంకటేశంటిని పరిచయం చేశారు.

పోలియో నిరోధక మందుల పంపిణీ

నంద్యాల, సెప్టెంబరు 4 స్థానిక రోటరీ క్లబ్బువారు రెండు వేల రూపాయలను వెచ్చించి పట్టణంలోని పసిపిల్లల క్షేమాన్ని కాంక్షించి పోలియో వ్యాక్సిన్ మాత్రలను పేద బాలల పిల్లలకు ఉచితంగా సరఫరా చేస్తున్నారు క్లబ్బు సభ్యులు శ్రేయుతులు బి. వి. శెట్టి. కాత్యాయ మందులను ఇచ్చి. వారికి తగిన సలహాలను చెబుతున్నారు

బాపట్ల రోటరీ క్లబ్బు ఉదారత

బాపట్ల సెప్టెంబరు 4— ఇటీవల స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో రోటరీ క్లబ్బు సమావేశం జరిగినది. డాక్టరు కె. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు

బాపట్ల కళాశాల పాలకవర్గం అధ్యక్షులు డాక్టరు యర్రగుడ్డ శ్రీకృష్ణమూర్తి తిరిగి క్లబ్బు సభ్యులను సంబోధించగా ఎటణంలోని పేద బాలబాలికలకు ఉచితంగా పోలియో వైద్యం చేసేటందుకు ఉదారంగా వంద రూపాయలను పరాశమిచ్చారు. మిగిలిన ధనాన్ని ఇతర సభ్యులనుంచి వసూలు చేయడానికి క్లబ్బు తీర్మానించినది.

కొత్త క్లబ్బు సభ్యులయిన వారికి కళాశాల కమిటీ కార్యదర్శి శ్రీ అబంటు రంగనాయకులు. పురపాలక సంఘం న్యాయ సలహాదారు శ్రీ ఎం. ఎస్. కోటేశ్వరరావు వున్నారు.

రోటేరియన్ శ్రీ ఎం. వి. రామమూర్తి కొత్త సభ్యులను పరిచయం చేశారు. కార్యదర్శి శ్రీ వి. దక్షిణామూర్తి వందన సమర్పణం చేశారు.

ఆకాశవాణి

బుధవారం, సెప్టెంబరు 6

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 వందేమాతరం. సుప్రభాతం. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 బజారు ధరలు. 6.55 విరామసంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 హైదరాబాద్ వలె. 8.00 ఆంగ్లంలో వార్తలు మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. పిల్లల సంగీతం. 1.00 మహిళాసమాజం. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 లలిత సంగీతం: ఎద్యుత్ సంగీతం. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 వాద్య బృందం. 6.30 సంగీత సీమలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 పెద్దలు గుర్తు. 7.30 కె. సి. వెంకటరావు ప్రసంగం. 7.40 లలిత సంగీతం. 8.00 నాటిక. 8.30 చిత్రతరంగిణి. పిల్మ్ సంగీతం 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.45 అమృతవర్షిణి 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 జన గణ మన ప్రసారసమాప్తి

హైదరాబాద్-ఎ

400.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 వందేమాతరం. మంగళధ్వని 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్య గోష్ఠి 7.00 తెలుగులో వార్తలు. 7.15 డి. రామలక్ష్మి గాత్రం 7.45 సుగంధసంగీత 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 మహిళా సమాజం. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్రసీమ. 1.50 తెలుగులో వార్తలు. 2.00 చిత్రసీమ. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 లలిత సంగీతం. 5.50 విద్యుత్ప్రకటనం. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం. 6.30 వ్యాపకాయ సమయాలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 పెద్దలు గుర్తు 7.30 భారతదర్శనం 7.35 చిత్రసీమ. 7.40 కాలచక్రం: ప్రసంగం 7.55 విరామ సంగీతం. 8.00 నాటిక. 8.30 వాద్యసంగీతం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 10.40 వాతావరణ సూచన జన గణమన. ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

288. మీ (1060 కిలోసైకిళ్లు)

మ॥ 2.00 చిత్రపటీ పి. 2.20 సుగంధసంగీత. 2.50 సుగంధసంగీత. సా॥ 10.00 జనగణమన. ప్రసారసమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 వందేమాతరం. మంగళగానం. 6.30 నేటి కార్యక్రమ వివరణ. 6.40 విరామ సంగీతం 6.45 వాద్యగోష్ఠి. 8.45 చిత్రగానం. 9.45 వాద్య సంగీతం. 10.30 మధుర గీతం. 10.55 ఆంగ్లంలో వార్తలు మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం. 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం. సా॥ 6.00 విరామ సంగీతం. 6.15 కోవలన్. 7.30 వ్యవసాయదారులకు. 8.00 నాటిక. (తమిళం) 8.15 రేడియోస్కూప్. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.45 వాద్య సంగీతం. 10.30 చిత్రగానం. 12.00 జనగణమన. ప్రసారసమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 మద్రాసు ఎ వలె. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 మద్రాసు ఎ వలె. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.15 విరామ సంగీతం. 6.20 నాటిక ప్రకటనలు. వాణిజ్యవార్తలు. 6.45 వాద్యసంగీతం. 7.00 తెలుగులో వార్తలు 7.15 చిత్రగానం. 7.30 గీతమాలిక. 8.00 నాటిక 8.30 వాద్య గోష్ఠి 9.00 ఆంగ్లంలో వార్తలు 10.35 వాతావరణ సూచన. జనగణమన. ప్రసారసమాప్తి.

పల్లెలు-బస్తీలు

నరసంపేట: శ్రీకృష్ణాష్టమి పండుగ సందర్భంగా గ్రామంలోని శ్రీ సాయిభక్త సమాజంవారు గీతాపారాయణ, సహస్రనామ పూజ, భజనకార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్న ఆరతి. పురవీధులు, వారాలవీధులు గోపూజ చేశారు. గ్రామంలోని అనేక మంది పెద్దలు కార్యక్రమాలలో పాల్గొనారు. ఈ సందర్భంగా గీతాపారాయణ కంఠస్థ చేసినవారికి బోటీలు పెట్టి గెలుపొందిన వారికి యోగ్యతా పత్రాలు ఇచ్చారు వృద్ధులు శ్రీ పొట్నూరి స్వామిదాసు యోగ్యతా పత్రాలు అందజేశారు. డాక్టరు మల్లాది వెంకటసుబ్బారావు సభ్యులందరు యోగ్యతా పత్రాలు పొందారు. వీరిని శ్రీమంచిరాజు సూర్యనారాయణమూర్తి కొనియాడారు బందరు పట్టి లక్ష్మణదాసు భాగవత పురాణ కాలక్షేపం చేశారు.

తెనాలి: పట్టణ రక్షక జన సేవా సంఘం వార్షిక మహోత్సవ ఇటీవల శ్రీపన్నగ సేవి వెంకటరావు అధ్యక్షతన జరిగింది. సభను అఖిలభారత సంఘం అధ్యక్షులు శ్రీ సేమవరపు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. శ్రీ నైనారపు రామయ్య స్వాగతం పలికారు. శాసనసభ్యులు శ్రీ మతి డి. ఇందిర, శ్రీయుతులు గోకరకొండ నారాయణ, డాక్టరు కొండవీటి వీరయ్యచౌదరి, ఎత్తాల లక్ష్మయ్య సభలో ప్రసంగించారు. శ్రీ దాసుబూరి నాంచారయ్య అధ్యక్షులు. శ్రీ మల్లంపల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా పట్టణ సంఘానికి నూతన కార్యవిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు.

విజయవాడ: ఇటీవల ఇక్కడ జరిగిన సాహిత్య గోష్ఠిలో శ్రీ బి.ఎస్. రాజారావు "తరగని దాహం" అనే కథను చదివినందుకు.

సంద్యాల: స్థానిక తుమ్మూరి కోటయ్య కెజి ప్రభుత్వ నాంకేతిక కళాశాల నూతన సంవత్సరపు జనరల్ సెక్రటరీగా శ్రీ కె. వి. మద్దులేటి రెడ్డి ఎన్నికయ్యారు.

తేలప్రోలు: కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘానికి ఈ కింది నూతన కార్యవిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ దొండపాటి దేవిడ్. ఉపాధ్యక్షులు: శ్రీ వల్లపోలు కోటయ్య, శ్రీ కె. వజీర్ ప్రధాన కార్యదర్శి: శ్రీ వాకెళ్ల ఏకారామారావు, సహాయ కార్యదర్శులు: శ్రీ దానరి రామ్యూల్ శ్రీ గణేశం నాగేశ్వరరావు. విజయవాడలో జరిగిన ఈ సమావేశానికి శ్రీ భీమాల పంతిని అధ్యక్షత వహించగా, కార్యనిర్వాహక సభ్యులు శ్రీ తెన్నేటి లక్ష్మయ్య ప్రార్థనం చేశారు. శ్రీ కత్తుల వెంకటేశ్వర్లు ఉపన్యసించారు.

హుజూరాబాద్: కాసిగేరంలో ఇటీవల డాక్టరు లక్ష్మణ్ కమలాపూర్ ఏర్పాటులో వెళ్ళి 40 మంది పురుషులకు వేసెక్టమి అవరేషను శస్త్రచికిత్సలు చేశారు. ఇప్పటికి ఈ సమితిలో వెయ్యిమందికి పైగా అవరేషన్లు చేశారు. సమితిలో 250 మంది స్త్రీలకు లూప్‌లను అమర్చారు. మీర్జాపూర్ డాక్టరులు భద్రపాటి పిల్లందిలో వెళ్ళి 26 మంది పురుషులకు వేసెక్టమి అవరేషన్లు చేశారు.

సత్తెనపల్లి: జాలూకా పర్యే. ల్యాండ్ రికార్డు ఎస్.జి.ఓ సంఘం సర్వసభ్యసమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు: శ్రీ పీహెచ్ సామ్యుల్. ఉపాధ్యక్షులు: శ్రీ ఎస్ వి రమణయ్య, కార్యదర్శి: శ్రీ ఎం జి గాస్ మొహియుద్దీన్, సంయుక్త కార్యదర్శి: షేక్ మస్తాన్, కోశాధికారి: శ్రీ వి. వి. కోటయ్య.

కపిలేశ్వరపురం: యూనిక సంఘం వారు శ్రీ కృష్ణాష్టమి జరిపారు. ఉదియం గోపూజా కార్యక్రమం పిదప శ్రీ కృష్ణ స్వామిని అలంకరించిన బండిపై మేళతాళాలతో భజన బృందాలతో గోపులతో, పురవీధులలో ఊరేగించారు. వాయుంతం హనుమంతపురం శ్రీ పోరంకి సూరనాచార్య భజన బృందం భక్తిరసాత్మక కీర్తనలను గానం చేశారు తీర్థప్రసాదాలను ఎంచారు.

పరకాల: స్థానిక బ్యాంక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ రామమోహన్ నరసింపేట తహసిల్దారుగా బదిలీఅయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఇక్కడి ఉపాధ్యాయ సంఘంవారు ఆయనకు వీడ్కోలు జరిపారు. శ్రీ ఎం. వెంకట్రామాచార్యులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి గుణగణాలను శ్లాఘిస్తూ పద్యాలను శ్రీ భాష్యాచారి సమర్పించారు. శ్రీ రామమోహన్ సేవలను శ్రీయుతులు ఎం. నారాయణ, కె. కేశవరెడ్డి పేరిపల్లి మల్లయ్య, లక్ష్మీనారాయణ కె. వ

వ్యవసాయాభివృద్ధికి కర్నూలు కేంద్రబ్యాంకి శ్రద్ధ

-55 లక్షల రూపాయల కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు సెప్టెంబరు 4—

కర్నూలు జిలాలో వ్యవసాయాభివృద్ధికి కేంద్ర భూమి తనఖా బ్యాంకి 55 లక్షల రూపాయలను కేటాయించినట్టు కలెక్టరు శ్రీ బి. కె. రావు మొన్న ఇక్కడ వెల్లడించారు.

కర్నూలు, కడప కొత్త అయకట్టు సమీ ఎం లో కూడా వ్యవసాయాభివృద్ధికై రైతులకు బాపం త్రవ్వకానికి, నదీతీర కార్యక్రమాలకు కేంద్ర భూమి తనఖా బ్యాంకు నుంచి కొంత డబ్బును కేటాయిస్తూ వస్తుందని ఆయన చూచించారు.

ప్రస్తుత వర్షాలవలన జిలాలో పంటల పరిస్థితి సంతృప్తికరంగానే వున్నదని, మరి రెండు నెలలలో మేటపైపు కూడా రాగలదని, ఆహారధాన్యాలు కూడా సంతృప్తికరంగా వున్నాయని కలెక్టరు తెలిపారు.

కర్నూలు జిలాలో రాష్ట్ర ప్రభుత్వ ఋణం కేటాయించిన ముఖ్యకార్యక్రమాలు అదికంగానే విస్తీర్ణమైన కాలంలో పనులు చేసినట్టు శ్రీ బి. కె. రావు తెలియజేశారు.

కర్నూలు జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వ ఋణం రు 35 లక్షలు కేటాయించగా జిల్లా కలెక్టరు రు 40 లక్షలకు పైగా పనులు చేసినట్టు అతిపిశ్వసనీయంగా తెలిసినది,

ఆలూరు తాలూకాలో మంచినీటికి కొరత

కర్నూలు, సెప్టెంబరు 4— ఆలూరు తాలూకాలో పంటల పరిస్థితి బాగున్నప్పటికి, మంచినీటి పరిస్థితి అలాగే వున్నదని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎం. లక్ష్మీకాంత రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఆలూరు తాలూకాలో మొలగవెళ్ళిగ్రామంలో మంచినీటి పరిస్థితిదాల క్లిష్టంగావున్నదని ఆయనచెప్పారు.

కర్నూలులో స్టోర్స్ అధ్వర్యాన "సూపర్ బజారు"

కర్నూలు, సెప్టెంబరు 4— నిత్యావసరాలకు వసతికచ్చే ఆహారపదార్థాలు, కూరగాయలు తదితర వస్తువుల నిర్ణీతమైన దరలకు లభించేవిధంగా స్థానిక సెంట్రల్ కాపరేటివు స్టోర్సు "సూపర్ బజారు" విధానంలో కర్నూలు పట్టణంలో ప్రారంభిస్తే మధ్య తరగతి కుటుంబాలకు దాలా లాభదాయకంగా వుండగలదని ఆలోచిస్తున్నట్టు అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారావు తెలియచేశారు.

ఈ సందర్భంగా శ్రీయుతులు పాలాది రామయ్య, కె. రామకృష్ణారావు, ఎ. వేణుగోపాలరావు, ఆర్. ఎ. శేషాద్రి రాష్ట్ర సహకారశాఖ మంత్రి వద్దకు రాయబారం వెళ్ళమన్నట్టు ఆయన వివరించారు.

గ్రామస్థాయి కార్యకర్తలు

తెనాలి, సెప్టెంబర్ 4— ఆంధ్రప్రదేశ్ గ్రామస్థాయి కార్యకర్తలు గ్రామసేవకుల సంఘం సాధారణ సమావేశం, సర్వజన నభ విజయవాడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో 9.10వ తేదీలో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరరావు తెలియచేశారు.

అఖిల భారత వార్తా పత్రికల ఎడిటర్ల సంఘం

ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. సుబ్రహ్మణ్యం ఎన్నిక

హైదరాబాద్, సెప్టెంబర్ 4— అఖిల భారత వార్తా పత్రికల ఎడిటర్ల సభ కొత్త స్థాయీ సంఘం సభ్యులుగా ఈ క్రింది వారిని ఎన్నికచేశారు.

హైదరాబాదులోని డెయిలీ మిలాప్ పత్రికకు చెందిన యువవీరుడు స్థాయీ సంఘంలో సభ్యత్వం లభించింది.

స్థాయీ సంఘానికి ఎన్నికైన సభ్యులు: శ్రీయుతులు బి. అజాద్, పటేల్ ఎం. హెచ్. కాపడ్, కె. ఆర్. పటాలిలాం (దక్కన్ క్రానికల్, సికింద్రాబాద్) కులదీప్ నయార్, కె. సుబ్రహ్మణ్యం (ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా.) శ్రీమతి సుశీల రెడ్డి, యువవీర (డెయిలీ మిలాప్, హైదరాబాద్), కుశాల్ గిరమి (పాట్రియట్ మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్, న్యూఢిల్లీ), ఎం. ఆర్. సర్దేశ్, ఎ. జి. బోరే, ఎస్. ఎస్. ఘోష్, ఎస్. కె. బసు, జయదాస్ అఖ్తర్, టి. ఎం. సుబ్రహ్మణ్యం (ది హిందూ, మద్రాసు), ప్రేమ్ లాల్ వర్మ, జోగేష్ అల్వా, దుర్గాప్రసాద్ చౌదరి, విశ్వబంధు గుప్తా శ్రీకాంత్ ఠాకూర్.

తరువాత ఈ స్థాయీ సంఘం సమావేశమై శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం (ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా)ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకు చేసింది.

గౌరవ కోశాధికారిగా శ్రీమతి ముకుల్ బెనర్జి (ఉమెన్ ఆఫ్ ది మార్చ్, న్యూఢిల్లీ)ని ఎన్నికచేశారు.

శ్రీ కె. రఘురామయ్య

విశాఖపట్నం, సెప్టెంబర్ 4— కేంద్ర పర్యటక పెట్రోలియం, రసాయనాలశాఖ సహాయమంత్రి శ్రీ కె. రఘురామయ్య నిన్న మద్రాసు నుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆయన వేరు కొచ్చిన పెట్రోలు బుద్ధి కార్మాగారాన్ని, డి. డి. టి. ఫ్యాక్టరీని సందర్శించారు.

క్రీడాభిరామం

హైదరాబాద్‌చే వికెట్ నష్టానికి 97 పరుగులు

సౌత్ జోన్ రంజీ ట్రోఫీ క్రికెట్

మూడవరోజు ఆట లంచ్ స్కోరు వివరాలు

మద్రాసు, సెప్టెంబరు 4—

మద్రాసు, హైదరాబాద్ జట్టులమధ్య ఇక్కడ నేడు జరుగుతున్న సౌత్ జోన్ రంజీ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ మూడవ రోజు ఆటలో లంచ్ విరామసమయానికి హైదరాబాద్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 97 పరుగులను సాధించింది.

సంతోష్‌రెడ్డి 27 పరుగులను చేయగా 132 పరుగులు చేసింది, మైసూరు జట్టు ఆలీడ్ ఆలి 68 పరుగులు చేశాడు, ఇప్పుడు ఫాలో ఆన్ అయింది.

మొదటి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ జట్టు నిన్న 181 పరుగులకే ఆలౌట్ అయింది. మద్రాసు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 340 పరుగులకు స్కోరు చేసింది.

ఇందు వల్ల హైదరాబాద్ జట్టు 159 పరుగుల లోటుతో వెనుకబడి వున్నది.

జూనియర్ క్రికెట్ పోటీలో మైసూర్ "ఫాలో ఆన్"

హైదరాబాద్, సెప్టెంబర్ 4— ఏ. రామచంద్రరావు ట్రోఫీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలో నిన్న ఆట ముగిసేవరకు మైసూరు జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల నష్టానికి 89 పరుగులు తీసింది. మొదటి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 333, మైసూర్

మరికొన్ని మునిసిపాలిటీలకు అభ్యర్థులచే నామినేషన్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 4— స్థానిక మునిసిపాలిటీకి 24వ తేదీ ఎన్నికలకు ఉన్న 15 వార్డులకు 20 మంది అభ్యర్థులను ఎన్నుకోవాలి. వాటిలో మూడు రిజర్వుడు సీట్లు రెండు మహిళా అభ్యర్థుల సీట్లు వున్నాయి. మొన్నటివరకు ఈ 20 అభ్యర్థులకు 98 నామినేషనులు వేశారు.

పట్టణ సేవాసమితి డాక్టరు బి. వి. ఎల్. ఎన్. రాజు అధ్యక్షతన ఏర్పడి 20 సీట్లకు అభ్యర్థులను నిలబెట్టినది. మితవాదు, అతివాద కమ్యూనిస్టులు, కొంత మంది ఇండిపెండెంట్లు పోటీ చేస్తున్నారు.

పట్టణంలో ఎన్నికల సందడంతం అతి చురుకుగావున్నది.

కర్నూలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, సెప్టెంబరు 4— పురపాలక సంఘం 38 సీట్లకు 176 నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. 13, 15 వార్డులలో ఎదిమంది నామినేషన్ పత్రాలు వేశారు 28 వార్డులో మాత్రం ముగ్గురు పోటీ వున్నది. పురపాలక సంఘంలో స్త్రీలకు రెండు సీట్లు కేటాయించారు, కాని శ్రీయుతులు దండు నరసమ్మ, రాజరత్నమ్మ, కె. జయలక్ష్మమ్మ అనరలి సీటుకు పోటీ చేస్తున్నారు. అలాగే షెడ్యూలు కులాలకు రిజర్వుడు సీటుకు శ్రీయుతులు టి. కె. రాజమ్మ, ఎన్. కె. దేవమ్మ పోటీచేస్తున్నారు. స్త్రీల రిజర్వుడు సీటుకు ఎనిమిదిమంది స్త్రీలు నామినేషన్లు వేశారు.

ఈ ఎన్నికలలో మాజీ శాసనసభ్యులు శ్రీయుతులు టి. కె. ఆర్. శర్మ, మహబూబ్ అలీఖాన్, ఎస్. కె. లింగం కాక, ప్రస్తుత శాసనమండలి సభ్యులు శ్రీ పీలం రామచంద్రయ్య కూడా నామినేషన్ వేశారు.

మాజీ మునిసిపల్ వైస్‌చైర్మన్ శ్రీ పాలాది రామయ్య పోటీ చేయడం లేదు.

మాజీ కౌన్సిలర్లు 22 మంది తిరిగి నామినేషన్లు వేశారు.

సూర్యాపేట

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సూర్యాపేట, సెప్టెంబరు 4— ఇక్కడి 18 వార్డులకు 15 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేసినట్టు అధికారి శ్రీ పయ్యాల్ మహమ్మద్ తెలియచేశారు. అభ్యర్థులలో ఆరుగురు మహిళలు కూడా వున్నారు.

కాళహస్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, సెప్టెంబరు 4— ఇక్కడి మునిసిపాలిటీకి రానున్న ఎన్నికలకు 15వార్డులకు 75 మంది అభ్యర్థులు 129 నామినేషనులు దాఖలుచేశారు.

ఒకటవ వార్డులో హరిజన రిజర్వు సీటుకు ఒక అభ్యర్థి దేనికట్టు చెల్లించకుండా దరఖాస్తు దాఖలు చేసినందున రెండవ అభ్యర్థి శ్రీ ఇర్ల నందయ్య పోటీ లేకుండా ఎన్నిక కాగలరు.

నంద్యాల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, సెప్టెంబరు 4— ఈ మునిసిపాలిటీలో మొత్తం 24,000 మంది ఓటర్లు వున్నారు. ఇందులో 50 శాతం స్త్రీ ఓటర్లు ఇక్కడగల 28 వార్డులకు మొత్తం 144 మంది నామినేషన్ పత్రాలు సమర్పించారు. స్క్రూటినీలో రెంటిని తొలగించారు.

20 వ వార్డులో కొమ్మరుగుడు నామినేషన్లు వేశారు.

రెండు స్త్రీల వార్డులకు నలుగురు అభ్యర్థి పత్రాలు వేశారు. ఇద్దరు స్త్రీల మధ్య ఒక వార్డులో నేరుగా పోటీ జరుగుతుంది.

మార్కాపురం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, సెప్టెంబరు 4— పట్టణ మునిసిపల్ ఎన్నికల నామినేషన్లు దాఖలు చేయడం మొన్న సాయంత్రంతో ముగిసినది. ఎన్నికోద్యోగి జనాల్ ఎస్. ఎం. అహమ్మదు విధ వార్డులలోని 20 స్థానాలకు 107 నామినేషన్ పత్రాలు స్వీకరించారు. పరిశీలనలో ఒకరి నామినేషన్ పత్రాన్ని త్రోసి వేశారు.

12 వ వార్డుకు 13 మంది నామినేషన్లు దాఖలుచేశారు. ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది.

నాలుగవ వార్డుకు శ్రీ కుంచగిరి చెన్నారెడ్డి ఒక్కరే దాఖలుచేశారు. వేరే పోటీ లేనందున ఆ వార్డుకు కౌన్సిలరుగా ఎన్నిక యినట్టు ప్రకటిస్తారు.

గూడూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, సెప్టెంబరు 4— స్థానిక మునిసిపల్ సెక్రటరీ, రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ ఎ. సుందరరాజు వద్ద 15 వార్డులకు గాను 31 మంది 20 మంది సభ్యులతో కూడిన మునిసిపల్ కౌన్సిల్‌కు తమ నామినేషన్ పత్రాలను దాఖలుచేశారు. 20 సీట్లలో రెండు స్త్రీలకు. రెండు షెడ్యూల్డు తెగకి, ఒక షెడ్యూల్డు ప్రైబ్స్ వున్నాయి.

మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్-చైర్మన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డి, శ్రీ సిద్ధారెడ్డి వెంకటరామారెడ్డి ప్రధాన గ్రూప్‌కు నాయకులుగా వున్నారు. శ్రీ వి. కోటారెడ్డి తదితరులు శ్రీ పొన్నలూరు శ్రీనివాసులరెడ్డి కూడా మూడు వార్డుల నుంచి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

పట్టణ అడ్వకేట్లు శ్రీ బాకాటి సుబ్బరామిరెడ్డి, శ్రీ పిడుగంటి రాధాకృష్ణమూర్తి పోటీ చేస్తున్న కొత్తవారిలో వున్నారు.

ప్రధాన గ్రూప్‌కు శాసనమండలి సభ్యులు సైకాగిరి యజమానులు శ్రీ పొన్నబోయిన వీరరాఘవారెడ్డి, శ్రీ సిద్ధారెడ్డి వెంకటకృష్ణారెడ్డి బలపరుస్తున్నారు.

శ్రీ కామరాజ్ తిరుచి కార్యక్రమం

తిరుచిరాపల్లి, సెప్టెంబర్ 4— కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ సెప్టెంబర్ 17 వ తేదీన ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనకు సముచితరీతిని స్వాగత మివ్వడానికి తిరుచి టౌన్ కాంగ్రెసుకార్యకర్తలు నిశ్చయించారు.

శ్రీ కామరాజ్ ఇక్కడ వున్న సమయంలో కంటోన్మెంట్‌లో శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మహారామ్ మైదాన్‌లో జరిగే సహిరంగ సభలో ప్రసంగిస్తారు. తర్వాత ఆయన మద్రాసు వెడతారు.

మంత్రులు-పర్యటనలు

శ్రీ తోట రామస్వామి

హైదరాబాద్, సెప్టెంబర్ 4— వంటాయతీ రాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి ఆదివారం ఉదయం రాజమండ్రి వెడతారు. తరువాత కొత్తపేట వెళ్ళి తాలూకా అభివృద్ధి సంఘం ఏర్పాటుచేసే కార్యక్రమాలకు హాజరవుతారు. సాయంకాలానికి తిరిగివూరి చేరుకుంటారు.

ఏడవతేదీ సాయంత్రం రాజమండ్రి వెడతారు. ఎనిమిదవతేదీ ఉదయం ఇలిపిడ్డ వెళతారు సాయంత్రం నాలుగ గంటలకు అవనిగడ్డ చేరుకొని కృష్ణాజిల్లా పంచాయతీరాజ్ సభలో ప్రసంగిస్తారు.

తొమ్మిదవ తేదీ సాయంత్రం ఆరు గంటలకు అవనిగడ్డలో జరిగే దీపావళి సహకార వ్యాపార ప్రదర్శిక ప్రారంభోత్సవానికి హాజరవుతారు. ఆ రోజు రాత్రికి విజయవాడ చేరుకుంటారు. పదవ తేదీ ఉదయం ఇక్కడకు తిరిగి వస్తారు.

శ్రీ ఇబ్రహీం అలీ అన్సారి

జైళ్ళ శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారి అయిదవ తేదీన మహబూబీ నగరం వెడతారు.

శ్రీ రామలింగరాజు

దేవాదాయ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు అయిదవ తేదీన రాజమండ్రి వెడతారు. మరునటిరోజున ఆయన పెద్దేశ్వరం, వెళతారు. తొమ్మిదవతేదీన ఇక్కడకు తిరిగి వస్తారు.

శ్రీ వి. సత్యనారాయణరావు

ఎక్సయిజ్ శాఖ మంత్రి శ్రీ వి. సత్యనారాయణరావు అయిదవతేదీన కామారెడ్డి వెడతారు. మరునటిరోజున నిజామాబాద్ జిలా గీత కార్మికుల సభకు హాజరవుతారు. ఏడవ తేదీన ఇక్కడకు తిరిగివస్తారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి

సహకార మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి అయిదవ తేదీన కర్నూలు వెడతారు. ఆరు ఏడు తేదీలలో ఆయన కోయిలకుంట్ల తాలూకాలో పర్యటిస్తారు.

ఎనిమిదవ తేదీన నలగొండ మార్కెటింగు యార్డు ప్రారంభోత్సవానికి హాజరవుతారు. అదే రోజున బెంగుళూరు నుంచి విమానంలో ఇక్కడకు తిరిగివస్తారు.

శ్రీ బి. వి. గురుమూర్తి

పన్నుకుల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నల్గొండ తేదీన ఢిల్లీ వెడతారు. అయిదవ తేదీన జిలా విల్లలు వెలికితీసే కార్యక్రమాన్ని గురించి కేంద్ర ఇక్కడాల మంత్రితో చర్చలు జరుపుతారు. ఆరవ తేదీన ఆయన ఇక్కడకు తిరిగి వస్తారు.

శ్రీ శేలం సిద్ధారెడ్డి

విద్య పారుదల మంత్రి శ్రీ శేలం సిద్ధారెడ్డి అయిదవ తేదీన కర్నూలు వెడతారు. ఏడవ తేదీన ఆయన దద్దేపాల ప్రాజక్టు ప్రాంతాలను సందర్శిస్తారు. మరునటి రోజున కనలపురి లిఫ్టు ఇరిగేషన్ పథకాలను సందర్శిస్తారు. తొమ్మిదవ తేదీన ఇక్కడకు తిరిగి వస్తారు.

యు. పి. వ్యవసాయ మంత్రి

ఉత్తర ప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ జయరామ్‌వర్మ తొమ్మిదవ తేదీన ఒక్కొ నుంచి రైలులో ఇక్కడకు వస్తారు. పదవ తేదీన ఇక్కడనుంచి తిరిగి వెడతారు.

శ్రీ ఎం. చెన్నారెడ్డి

కేంద్ర ఇక్కడ, గనుల శాఖ మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి ఎనిమిదవ తేదీన న్యూఢిల్లీ నుంచి ఇక్కడకు వస్తారు.

ఉపాధ్యాయులకు జాతీయ అవార్డులు

ఆంధ్రప్రదేశ్‌లో నలుగురు ప్రయిమరీ, ముగ్గురు సెకండరీ టీచర్‌ల ఎన్నిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4—

ఈ ఏడాది జాతీయ అవార్డుల ప్రదానం నిమిత్తం 99 మంది టీచర్‌లను ఎన్నిక చేశారు వీరిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రైమరీ టీచర్‌లు నలుగురు, సెకండరీ టీచర్‌లు ముగ్గురు వున్నారు.

ఎన్నిక చేసిన 99 మంది టీచర్‌లలోను ప్రాథమిక పాఠశాలలకు చెందిన టీచర్‌లు 49 మంది. సెకండరీ స్కూల్స్‌కు చెందిన టీచర్‌లు 41 మంది. తొమ్మిది మంది సంస్కృత టీచర్‌లు వున్నారు

ప్రతి అవార్డు క్రింద మెరిట్ సర్టిఫికేట్‌ను, 1500 రూపాయల నగదును ఇస్తారు.

ఇక్కడ జరిగే ప్రత్యేక ఉత్సవంలో ఈ అవార్డులను ఎన్నిక చేసిన టీచర్లకు రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

జాతీయ అవార్డుల ప్రదానం నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నిక చేసిన టీచర్‌ల పేర్లు:

ప్రైమరీ టీచర్‌లు: శ్రీ అర్జా వెంకటేశ్వరరావు శ్రీమతి కె. వి. వెంకట్రాది, శ్రీ వై. వెంకటరామ నాథమ్మ, శ్రీమతి రజియా బేగం.

సెకండరీ టీచర్లు: శ్రీ ఎం. రామకృష్ణారావు, శ్రీ ఎ. జి. సుబ్రహ్మణ్యం, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు.

తుని మునిసిపాలిటీ కౌన్సిల్ హాలు

నిర్మాణానికి 30 వేలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, సెప్టెంబరు 4— స్థానిక మునిసిపల్ కౌన్సిలువారు మొన్న చెయిర్మన్ రాజా జగపతిరాజు బహద్దర్ అధ్యక్షతన సమావేశమై కౌన్సిల్ హాలును కట్టించడానికి రు. 30 వేలు కేటాయిస్తూ తీర్మానించారు.

సమావేశంలో కౌన్సిలర్లు తమ కుటుంబ సభ్యులకు వచ్చే వాహనభత్యం మొత్తం రు. 335లు వీహారు జమువివరణ పరికి ఇవ్వడానికి, పుస్తకాలకు తుని మునిసిపాలిటీ రు. 116 ఇవ్వడానికి తీర్మానించారు.

సీడర్‌రోడ్డు సిమెంటుతో వేయడానికి రు. 13 వేలు. బజారులో మెయిన్‌రోడ్డుకు సిమెంటువేయడానికి ఎనిమిది వేలు కాంట్రాక్టు బేరాలు.

కెరళకు ప్లానింగ్ బోర్డు ఏర్పాటు

తిరువనంతపురం, సెప్టెంబరు 4— కేరళ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ అధ్యక్షుడుగా రాష్ట్ర ప్రణాళికాసంఘాన్ని ఏర్పాటు చేయడానికి నిశ్చయించింది. ఈ విషయాన్ని నేడిక్కడ శ్రీ నంబూద్రిపాద్ విలేకరులకు తెలియజేస్తూ ఈ సంఘంలో తొమ్మిదుగురు సభ్యులుంటారని చెప్పారు.

పెనుగొండ సహకార భూమితనఖా బ్యాంకి

అధ్యక్షునిగా శ్రీ జె. వి. ఎల్. నరసింహారావు ఎన్నిక

పెనుగొండ సెప్టెంబరు 4— పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ సహకార భూమితనఖా బ్యాంకు మాజీ పాలకవర్గం ఎన్నికలు మొన్న పెనుమంట్ర మండల సహకార విస్తరణాధికారి శ్రీ డి. రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగాయి.

శ్రీ జవ్వాది వెంకట లక్ష్మీనరసింహారావు అధ్యక్షులు, శ్రీ పెనుమర్తి సూర్యరాజు ఉపాధ్యక్షులు, శ్రీ అత్యం కామరాజు కోశాధికారిగా ఎన్నికయారు.

డైరెక్టర్లు: శ్రీయుతులు తమనంపూడి అప్పిరెడ్డి, పల్లంగి రామిరెడ్డి, భూపతిరాజు రామచంద్రరావు, రాగు సీతారామయ్య, కాకరపర్తి సత్యనారాయణమూర్తి, ఇక్కుర్తి కృష్ణారావు.

జగ్గయ్యపేట సొసైటీ పాలకవర్గం ఎన్నిక

జగ్గయ్యపేట, సెప్టెంబరు 4— స్థానిక కోఆపరేటివు మార్కెటింగు సొసైటీ మహాజన సభ సమావేశంలో ఈక్రింద వారు ఎన్నికయారు: శ్రీ వానిరెడ్డి అర్జునరావు, శ్రీ కృష్ణప్రసాద్-ప్రసిడెంటు, శ్రీ ముత్తవేని నాగయ్య, వైస్-ప్రసిడెంటు; డైరెక్టర్లు: శ్రీ యుతులు కల్యాణం వీరభద్రయ్య, అంబోజి సంకటయ్య, చిల్లకంటి నాగేశ్వరావు, చిరుమామిళ్ళ వెంకట తిరుపతి, గుర్రెల సింగయ్య, కర్నాటి మల్లయ్య, కానసనపల్లి బుద్ధరామశేషయ్య (శేషు, నందిగామ భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు, జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ అండే తిరుపతయ్య పాలకవర్గంవారికి అభినందించారు.

భీమవరం భూమి తనఖా బ్యాంకు ఎన్నికల నిలుపుదల

భీమవరం, సెప్టెంబరు 4— ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ స్థానం వహించిన స్థానిక కోఆపరేటివు మార్కెటింగు సొసైటీ మహాజన సభ సమావేశంలో ఈక్రింద వారు ఎన్నికయారు: శ్రీ వానిరెడ్డి అర్జునరావు, శ్రీ కృష్ణప్రసాద్-ప్రసిడెంటు, శ్రీ ముత్తవేని నాగయ్య, వైస్-ప్రసిడెంటు; డైరెక్టర్లు: శ్రీ యుతులు కల్యాణం వీరభద్రయ్య, అంబోజి సంకటయ్య, చిల్లకంటి నాగేశ్వరావు, చిరుమామిళ్ళ వెంకట తిరుపతి, గుర్రెల సింగయ్య, కర్నాటి మల్లయ్య, కానసనపల్లి బుద్ధరామశేషయ్య (శేషు, నందిగామ భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు, జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ అండే తిరుపతయ్య పాలకవర్గంవారికి అభినందించారు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

[ధరలు 100 శా. గ. లకు]

విజయవాడ, సెప్టెంబర్ 4—

పెండి 1 కిలోగ్రాము	368.00
" 10 గ్రాములు	3.66

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	430.00
పాలకొల్లులో	400.00
అమలాపురంలో	380.00

ధాన్యం

అక్కుబిళ్ళ	81.13
వెంబడ్లు	87.13

బియ్యం

అక్కుబిళ్ళ	66.50
వెంబడ్లు	73.02

అవసరాలు

కందులు	125.00
మినుములు	180.00
పెసలు (కొత్తవి)	113.00
శనగలు	175.00
వేరుశనక్కాయ	108.69
వేరుశనగ పప్పు	162.50
వేరుశనగ నూనె	307.30

మద్రాసు మార్కెట్

(సెప్టెంబర్)

మద్రాసు, సెప్టెంబర్ 4—

వేరుశనగ నూనె	286.00
వేరుశనగ పిండి	41.00
వేరుశనగపప్పు	121.00
ఆముదపు నూనె	276.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 4— శ్రీ కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. ఫోన్: నెం. 43952)

నమపు	240.00	245.00
కందులు	130.00	135.00
ఎర్ర కందులు చిన్నవి	120.00	125.00
పెసలు	116.00	1 7.00
మినుములు	175.00	195.00
శనగలు	168.00	172.00
ఉలవలు	63.00	72.00
పత్తి గింజలు	60.00	65.00
పలుకునూనె	32.00	—
పెద్ద కందిపప్పు	180.00	183.00
చిన్న కందిపప్పు	170.00	172.00
మినపపప్పు	260.00	268.00
పెసరపప్పు	158.00	161.0
వేరుశనగపప్పు	210.00	—
ఇలాతికాయ	70.00	85.00
ధనియాలు	95.00	125.00
శనగపప్పు	210.00	210.00
పసుపు	165.00	180.00
మిర్చి	170.00	240.00
చింతపండు	300.00	410.00
ఉల్లిగడ్డలు	28.00	34.00
గోధుమలు	135.00	145.00
అనుములు	75.00	80.00
నువ్వులు [తెల్ల]	180.00	210.00
ఎర్ర గోధుమలు	—	—
నాటు గోధుమలు	—	—
ఇలాతి పలుకులు చిన్నవి	115.00	130.00
ఇలాతి పలుకులు పెద్దవి	182.00	198.00
అముదాలు	114.00	115.00
తమలపాకులు	68.00	69.00

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd.- Vijayawada-2 kditorialarlaVenkateswararao

ఏ ఉపాధ్యాయుని గుర్తుంచుకోండి

ఉపాధ్యాయుల దినోత్సవం

5, సెప్టెంబరు, 1967



ఉపాధ్యాయుల సంక్షేమానికై జాతీయనిధికి ధారాళంగా విరాళమివ్వండి

విరాళాలను, జాతీయనిధి కార్యదర్శి, చైర్ ఆఫ్ కేంద్ర మంత్రాలయము తక్షణ వార్త విద్యా విభాగానికి పంపండి.



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన పన్నులో వుండ వలసిన అన్ని మంచిగుణములే గాక ఇంకా ఎన్నో వున్నవని మీరు తెలిసికొందురు.

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి